స్వరోత్తర సంవత్సరం - 1980 ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

విజయవాడ
బుధవారం
4—6—1980
ANDHRAPATRIKA
Regd H/VJ No.49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 67
సంచిక : 64
పుటలు : 6
వెల : 35 పైసలు



జూన్ 9న కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారం

తమిళనాడులో ప్రభుత్వ స్థాపన: ఎం.జి.ఆర్.కు గవర్నర్ ఆహ్వానం

మద్రాసు, జూన్ 3 : తమిళనాడులో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. శాసన సభాపార్టీ నాయకునిగా ఎన్నికైన శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను తమిళనాడు గవర్నర్ శ్రీ ప్రభుదాస్ పట్వారీ నేటి రాత్రి ఆహ్వానించారు.

పార్టీ నాయకునిగా ఎన్నికైన తర్వాత శ్రీ ఎం. జి. రామచంద్రన్‌గవర్నర్‌ను రాజభవన్‌లో కలుసుకున్నప్పుడు ఈ ఆహ్వానం అందజేయబడింది.

ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ నెడుంజాలియన్, మాజీ మంత్రులు శ్రీ ఎస్. నీలు సుందరం, శ్రీ ఎన్. రామచంద్రన్‌లతో కలసి గవర్నర్ వద్దకు వెళ్లిన శ్రీ రామచంద్రన్, తనను నాయకునిగా ఎన్నుకొంటూ పార్టీ తీసుకొన్న నిర్ణయంతో కూడిన లేఖను గవర్నర్‌కు అందజేశారు.

ఆయన గవర్నర్‌తో 15నిముషాలుఉన్నారు.

కొత్తమంత్రి వర్గం ఏర్పాటుపై తనకు సలహా ఇవ్వవలసిందిగా శ్రీ రామచంద్రన్‌నగవర్నర్ ఆహ్వానించినట్లు రాజభవన్ నుండి వెలువడిన ప్రకటన తెలిపింది.

129 మంది సభ్యులుగల ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. శాసనసభా పార్టీ నాయకుడిగా శ్రీ ఎం.జి. రామచంద్రన్ నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన పార్టీసమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ రామచంద్రన్ పేరును మనురి పుతన్ ప్రతిపాదించగా, మాజీ ఆరోగ్య మంత్రి శ్రీఆర్. సౌందర రాజన్ బలపరచారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఐ. ఆర్. నెడుంజాలియన్ సభకు అధ్యక్షత వహించారు. మొత్తం 129 మంది సభ్యులకు 122 మంది సమావేశానికి హాజరయ్యారు.

పెరియార్ జిల్లా వెల్లకోయిల్ స్థానం నుంచి ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. చిహ్నంతో పోటీచేసిన శ్రీ దురై రామస్వామి [కాంగ్రెసు [ఐ] తిరుగుబాటు దారు] అంతకు ముందు పార్టీలో చేరి, ఈ సమావేశానికి హాజరయ్యారు.

కొత్త అన్నా డి. ఎం. కె. మంత్రివర్గం జూన్ 9న ప్రమాణస్వీకారం చేయుతుందని శ్రీ

రామచంద్రన్ విలేఖరులకు చెప్పారు.

తాను నేడు గవర్నర్‌ను కలుసుకుంటున్నానని, మంత్రులజాబితా సమర్పణకు కొద్ది రోజుల గడువును తాను కోరగలనని ఆయన అన్నారు.

కొత్తగా ఎన్నికైన ఎం.ఎల్. ఎ. లతో పాటు పార్టీ ఎం. ఎల్. సి.లు, ఎం. పి.లు కూడా నేటి సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ నెడుంజెలియన్, మాజీమంత్రి శ్రీ ఎన్. రామచంద్రన్, శ్రీ ఎ. కె. కృష్ణస్వామి ప్రభృతులు శ్రీ ఎం. జి. రామచంద్రన్‌కు అభినందనలు తెలిపారు. ఆయన తన కృతజ్ఞతలు తెలియ జేశారు.

అంతకు ముందు అసంఖ్యాకులైన ఎం. జి. ఆర్. అభిమానులు సమావేశప్రాంతానికి వచ్చి శ్రీ రామచంద్రన్‌కు అభినందనలు తెలిపారు. పలువురు ఆయనకు పూలమాలలు వేశారు.

సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన సమావేశం గంటసేపు జరిగింది.



కళాదర్శనం

"పత్రికా విలేఖర్ల సమావేశానికి ముందే వెళ్లి కూర్చుంటే సరి, మీరు వెళ్లినపుడు విలేఖర్లు లేచి గౌరవించలేదనే సమస్య వుండదు!"

కేంద్ర సిబ్బందికి మరో దఫా కరువుభత్యం

న్యూఢిల్లీ, జూన్ 3 : 1980 ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వసిబ్బందికి మరొక దఫా కరువుభత్యం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఆర్థిక పరిస్థితిపై కూడా నేడు ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి

బీహార్ ఫలితాలు జాగయే సూచన

పాట్నా, జూన్ 3 : బీహార్ అసెంబ్లీ నియోజక వర్గాలు అయిదింటిలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలలో తిరిగి జూన్ 5న పోలింగ్ నిర్వహించబడాలని ఉత్తర్వు అవటంతో బీహార్. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి చేయబడటం ఆలస్యం కాగల అవకాశం ఉన్నది అని నేడిచ్చట అధికార రీత్యా ప్రకటించబడింది.

గుర్వా నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో కూడా తిరిగి పోలింగు నిర్వహిస్తారు. కాని అవి ఎన్ని పోలింగ్‌కేంద్రాలో తిరిగి పోలింగ్ వాటిలో ఏ తేదీ జరుగుతుందో ఇంకా తెలియలేదు.

పోలింగ్ కేంద్రాలను దవుర్జన్యంగా ఆక్రమించటం, బ్యాలట్ పెట్టెలనుఎత్తుకొనిపోవటం, ఎన్నికలలో దగా, యివన్నీ తిరిగి పోలింగ్ నిర్వహణకు ఉత్తర్వు జరుగుటకు కారణాలుగా పేర్కొనబడుతున్నది.

తిరిగి పోలింగ్ జరిగే నియోజక వర్గాలు అయిదు, యిని : నబీనగర్, అవురంగాబాద్, హోబ్రా, గియవట్టణం, బుద్ధగయ నియోజక వర్గాలు.

జూన్ 5న కాంగ్రెస్(ఐ) లెజిస్లేచర్ పార్టీల నాయకుల ఎన్నిక

పట్నాయక్, అంతులె, సోలంకి, మిశ్రా, సహాడియాలకు ముఖ్యమంత్రి పదవులు?

న్యూఢిల్లీ, జూన్ 3 : కాంగ్రెస్ [ఐ] పార్లమెంటరీ బోర్డు నేడు జరిపి సమావేశంలో, పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన రాష్ట్రాలలో ముఖ్య మంత్రులుగా నియమింపబడేందుకు వివిధ వ్యక్తుల పేర్లను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

ఒరిస్సాకు ప్రస్తుత పౌర విమానయాన శాఖా మంత్రి శ్రీ జె. బి. పట్నాయక్, మహారాష్ట్రకుకాంగ్రెస్[ఐ] ప్రధానకార్యదర్శి శ్రీ ఎ.ఆర్. అంతులే, గుజరాత్‌కు రాష్ట్ర పి. సి.సి. [ఐ] అధ్యక్షుడు శ్రీ మాధవసింగ్, సోలంకి, బీహార్‌కు డాక్టర్ జగన్నాథ మిశ్రా రాజస్థాన్‌కు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ జగన్నాథ సహాడియా పేర్లు చర్చించబడినట్లు తెలుస్తోంది.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లకు ఎవరి పేర్లు చర్చించబడలేదు.

కొత్త కాంగ్రెస్[ఐ] ముఖ్యమంత్రులుఎన్నిక జూన్ 5న జరగాలని పార్టి పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

రాష్ట్ర నాయకత్వానికి పార్లమెంటు సభ్యులు పోటీ చేయడాన్ని పార్లమెంటరీ బోర్డు నిషేధించలేదని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంటులె విలేఖరులకు చెప్పారు.

రాష్ట్రాల శాసనసభా పార్టిల సమావేశాలకు హాజరయేందుకు పరిశీలకులను పంపాలని కూడా పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది.

పార్టి నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన నేడు పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిగింది.

మేచివరివిన్నికలజరిగిన 9 రాష్ట్రాలలోను కొత్త కాంగ్రెసు[ఐ] శాసనసభ పార్టిల నాయకులను ఎన్నుకునేందుకు, గురువారం ఉదయం 11 గంటలకు సమావేశాలు జరపాలని ఆ పార్టిలకు బోర్డు ఆదేశించింది.

8 రాష్ట్రాలలో పార్టి అధిక్య స్థానం సంపాదించిన ఆ రాష్ట్రాలలో కొత్తగా ఎన్నికలలో కాంగ్రెసు[ఐ] శాసనసభా పార్టిల నాయకులు ముఖ్యమంత్రులవుతారు. తమిళనాడు కాంగ్రెసు[ఐ] ప్రతిపక్షంలో ఉంటుంది.

శ్రీనగర్, జూన్ 3 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జూన్ 3వ వారంలో లడక్ సందర్శిస్తారు. అక్కడ జరిగే హెమిస్ గొంపా అనే ఉత్సవంలో ఆమె పాల్గొంటారు

బీహార్ నుంచి లోక్‌సభకు సి. పి. ఐ. అభ్యర్థి ఎన్నిక

పాట్నా, జూన్ 3 : బీహార్‌లోని సమస్తిపుర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలో సి. పి. ఐ.కి చెందిన శ్రీ భోగేంద్రజా ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

శ్రీ జాతీయ సమైక్య కాంగ్రెసు[ఐ] అభ్యర్థి శ్రీ ఎస్. ఎన్. ఇజారిపై 43 వేలఓట్ల తేడాతో గెలుపొందారు. ఆరు బాంబులు తన వద్ద ఉంచుకున్నాడన్న ఆరోపణపై ఈయనను లోగడ అరెస్టు చేశారు.

—o:o—

కాంగ్రెస్ (యు) ప్రధాన కార్యదర్శి రాజీనామా

భువనేశ్వర్, జూన్ 3 : గత వారం జరిగిన శాసన సభ ఎన్నికల్లో తమపార్టీ, తాను ఘోర పరాజయం పొందిన దృష్ట్యా, కాంగ్రెస్ [యు] ప్రధానకార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు శ్రీ బంక బిహారీదాస్ నేడు ప్రకటించారు. శ్రీ దాస్ తనరాజీనామాను టెలిగ్రాం ద్వారా పార్టీ అధ్యక్షుడు శ్రీ అర్స్‌కు పంపారు.

నర్సాపురం - విజయవాడ ప్యాసింజర్ రైలుకు ప్రమాదం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జూన్ 3 : నర్సాపురం—విజయవాడ ఫాస్ట్ ప్యాసింజరు [504] కు ఈ మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇక్కడికి సమీపంలోని రామవరప్పాడు బైపాస్ మార్గం వద్ద ప్రమాదం సంభవించి ఇంజను మినహా తక్కిన ఐదుబోగీలు పట్టాలుతప్పాయి. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ప్రమాదానికి కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

దీనిమూలంగా విజయవాడ—గుడివాడ మధ్య రైళ్ల రాకపోకలు రద్దు అయ్యాయి. బుధవారం ఉదయానికి దెబ్బతిన్న మార్గం పునరుద్ధరింపబడగలదని భావించబడుతున్నది.

నర్సాపురం—సికింద్రాబాదు ఎక్స్‌ప్రెస్ నేటికి రద్దు చేయబడింది.

కాకినాడ—మద్రాసు సర్కారఎక్స్‌ప్రెస్ మెయిన్‌లైను మీదుగా ఏలూరు మీదుగా మళ్లించారు. అదే విధంగా పూరివెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను కూడా మెయిన్‌లైను మీద పంపించారు.

విజయవాడకు వచ్చే ప్రయాణికులు ప్రమాదం జరిగిన స్థలంవద్ద దిగి బస్సులో చేరుకొన్నారు.

శ్రీ రాజమంగళపాండే గెలుపు

లక్నో, జూన్ 3 : కాంగ్రెసు [యు] నాయకుడు శ్రీ రాజమంగళ్‌పాండే కాశీయా నియోజక వర్గం నుంచి గెలుపొందారు. శ్రీ పాండే రద్దయిన శాసనసభలో ప్రతిపక్షనాయకుడుగా ఉన్నారు.

భారత్, సోవియట్ విదేశాంగ మంత్రుల చర్చలు ఆరంభం

మాస్కో, జూన్ 3: భారత,సోవియట్ విదేశాంగ మంత్రులు నేడు ఆఫ్‌ఘన్ సమస్యతో సహా పెక్కు అంశాలపై ఇచటనేడు చర్చలు ఆరంభించారు.

భారత విదేసాంగ శాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఉన్నతాధికార ప్రతినిధివర్గాన్ని తీసుకొని ఇచటికి వచ్చారు.

భారత ప్రతినిధి వర్గంలోని రష్యాలోని భారత రాయబారి శ్రీ ఐ. కె.గుజ్రాల్,విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆర్.డి. సాఠే భారత విదేశాంగ శాఖామంత్రికి చర్చల్లో సహాయకులుగా ఉన్నారు.

సోవియెట్ విదేశాంగ శాఖామంత్రి శ్రీ గ్రోమికోకు విదేశాంగ సహాయ మంత్రి శ్రీ నికోలాయ్ ఫిర్యూబిన్, భారత్‌లోని సోవియట్ రాయబారి శ్రీ యూలియన్‌వోర్‌ట్సోవ్, దూరప్రాచ్యశాఖ ప్రధమలధినేత శ్రీ ఎం.ఎస్. కష్టిసా, దక్షిణాసియా శాఖాధిపతి శ్రీ వోల్కొవ్ సహాయకులుగా ఉన్నారు.

ఈ మధ్యాహ్నం భారత విదేశాంగమంత్రి గౌరవార్థం శ్రీ గ్రోమికో విందు చేస్తారు. విందు అనంతరం చర్చలు తిరిగి ఆరంభం కావచ్చు.

అంతకు ముందు మాస్కో షెరెమిట్యేవో విమాన కేంద్రంలో శ్రీ నరసింహారావు ప్రభృతులకు హార్దిక స్వాగతం ఇవ్వబడింది. ఆ బృందం నాల్గు రోజులు ఇచట ఉంటుంది.

అంతర్జాతీయ సమస్యలు, పరస్పర విషయాలను గురించి చర్చలు జరిపేందుకు శ్రీ నరసింహారావు ప్రభృతులు ఇచటికి వచ్చారు.

శ్రీ గ్రోమికో, శ్రీ నికొలాయ్ ఫిర్యూబిన్, భారత రాయబారి శ్రీ ఐ. కె. గుజ్రాల్,సీనియర్ సోవియెట్, భారత అధికార్లు శ్రీ రావుకు స్వాగతం చెప్పారు.

ఆంధ్ర కోస్తాకు భారీ వర్ష సూచన

విశాఖపట్నం, జూన్ 3 : రానున్న నలభయ్ ఎనిమిది గంటల్లో ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలో విస్తృతంగా వర్షాలు పడవచ్చునని, అక్కడక్కడ భారీవర్షం పడే అవకాశం కూడా కలదని ఇక్కడ వాతావరణ పరిశోధనా కేంద్రం ప్రతినిధి తెలియజేశారు.

ఆంధ్ర కోస్తా పక్కన బంగాళాఖాతంలో ఏర్పడిన ఒత్తిడివల్ల ఈ వానలు పడతాయని భావించబడుతున్నది.

రాష్ట్రమంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 3 : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 4 వ తేదీ ఉదయం 9 గంటలకు సచివాలయంలో జరుగుతుంది.

ఉబ్బస నివారిణి
హైదరాబాద్
చేపమందు

సర్వ ఉబ్బస రోగులకును గత12సంవత్సరముల నుండియూ అపారఖ్యాతి పొందిన రోగుల మన్ననలందుకొనుచున్న ప్రసిద్ధదాక్టరుS.K. వలీగారు గతంలోవలెనే ఈసంవత్సరంకూడా మృగశిరకార్తి ప్రవేశ దినమైన 8-6-80ఆదివారంనుండియు 9-6-80 సోమవారంలో ఉ. 7 గం.ల నుండి సా. 7 గం.ల వరకునూ ఈ దిగువ కనపరచిన స్థలములలో మందు డాక్టరుగారి ద్వారానూ, వారి అసిస్టెంట్‌ల ద్వారానూ యివ్వబడును. గాన రోగులు ఈ సదవకాశమును వారి వారి మంచికొరకు వినియోగించుకొనవలసిందిగా మనవి చేయుచున్నాము.

చేప మందు చికిత్స రుసుము రూ. 12-00 లు, ఆదనపు నాల్గవ వారమున చికిత్స రుసుము రూ. 12-00లు అదనము.

మందు యివ్వబడు స్థలములు

1. విశాఖపట్టణము— హెూటల్ ఆనంద్, జగదాంబ బిల్డింగ్.
2. కాకినాడ — ద్వారకా లాడ్జ్ హెూటల్, మెయిన్ రోడ్.
3. రాజమండ్రి— శాంతినివాస్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.
4. గుడివాడ— హెూటల్ మంజుల, బస్‌స్టాండు ఎదుట.
5. మచిలీపట్టణం— అప్సర లాడ్జి, బస్‌స్టాండు ఎదుట.
6. గుంటూరు— శ్రీ రామచంద్రా లాడ్జి[పాత న్యాశాంతిభవన్]రాజా సెంటర్ రైల్వే స్టేషన్ రోడ్డు.
7. విజయవాడ— హెూటల్ నవయుగ, అర్. టి. సి. బస్‌స్టాండు ఎదుట.
8. తెనాలి— సవీనా లాడ్జి, బస్‌స్టాండు, మార్కెట్ పేట.
9. నరసరావుపేట— వెంకటేశ్వరలాడ్జి, తాలూకా ఆఫీసు ఎదుట.
10. మాచర్ల— అశోకా లాడ్జి, రైల్వే స్టేషన్ ఎదుట.
11. నెల్లూరు— రాఘవ భవన్, ఏ. సి. సుబ్బారెడ్డిగారి బిల్డింగ్ వద్ద.
12. తిరుపతి— గోకుల లాడ్జి,టి.టి.డి.బస్‌స్టాండ్ ఎదుట,33,టి.పి.ఏరియా.
13. కర్నూలు— చంద్ర లాడ్జి, పార్కు రోడ్డు.
14. కడప— ద్వారకా లాడ్జి, పీడు రోడ్డు వద్ద.
15. పోరుమామిళ్ల— మందు నా స్వగృహమందు ఇవ్వబడును.
16. మార్కాపురం— మంజూ లాడ్జి, ఆర్.టి.సి. బస్‌స్టాండు ఎదుట.
17. గిద్దలూరు— రవికృష్ణా లాడ్జి, పిరన్న బావి వీధి.

గమనిక: [1] విరుపేదలు వారి వారి తాలూకా తాసిల్దారు వద్ద నుండిగాని, లేక అయా ప్రాంతపు ఎం. ఎల్. ఏ. లు, ఎం. పి. లు వారియు ఎం. ఎల్. సి. ల వద్ద నుండిగాని తగు రీతిగా సర్టిఫికెట్లు తెచ్చుకొన్నచో వారికి మా సెంటర్లలో ఉచితంగా చికిత్స లభించును. [2] డాక్టర్ ఎస్. కె. వలీగారు జూన్ నెల 8, 9 తేదీలలో గుంటూరు రాజా సెంటర్‌లోని శ్రీ రామచంద్ర లాడ్జి [పాత న్యాశాంతిభవన్] లో ఉందురు. ఎలయువారు వారితో ప్రత్యక్షంగా గాని ఫోన్ 21886 ద్వారా గాని సంప్రదించగలరు. [3] 7—6—80వ తేదీ రాత్రి కాలమందు మృగశిరకార్తి ప్రవేశించును. గాన 8-6-80 నుండి మంద. ఇవ్వబడుచున్నది. పర్సులు ఈ విషయం యోచించుట సమంజసముగా మనవి చేయుచున్నాము.

(d.) Dr S. K. VALI,
Regd. No. 413
PORUMAMILLA (P.O) Cuddapah (Dt) A P State. 516193.

ARU-A

జి. డి. నాయుడు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు
కావలి పోస్టు 524201, నెల్లూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖచే గుర్తింపబడిన ఇండస్ట్రియల్ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ కోర్సులో 1980—81 సంవత్సరములకు ప్రవేశములు.

వొకేషనలు

1. మోటారు మెకానిజం. 2 సంవత్సరములు. విద్యార్హతలు: 8వ తరగతి పాసు.
2. వెల్డింగ్ [ఎలక్ట్రికల్, గ్యాసు 2 సంవత్సరాలు, విద్యార్హత 8వతరగతి పాసు.
3. ఎలక్ట్రిక్ వైరింగ్ 2 సంవత్సరములు, విద్యార్హతలు: 8వ తరగతి పాసు.
4. ఫిట్టర్ 2 సంవత్సరములు, విద్యార్హతలు: 8వ తరగతి పాసు

వయసు 13 సం. నుండి 18 సం.లు. శిక్షణ పూర్తిచేసి ఇండస్ట్రియల్‌స్కూలులీవింగ్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ నందు ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటు వర్క్‌షాపులోను, క్వాజి గవర్నమెంటు సంస్థలలోను మెకానిక్‌గా రిక్రూట్‌మెంట్‌కు అర్హతలు కలవు. అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్‌ను కావలసినవారుపై అడ్రసుకు రుసుము ఎంపీ. చేసి పొందవచ్చును. దరఖాస్తులు 30—6—80 తేదీకి మించకుండా పంపగోరడమైనది.

ఎస్ కృష్ణమూర్తి, కరస్పాండెంటు.

వివిధ పరీక్షలలో విజయవంతములు సరూపించుచున్న
ఏకైక విద్యాసంస్థ

నేతాజీ ట్యూటోరియల్ కాలేజి
హరిహరమహల్ వద్ద, గుంటూరు - 7. ఫోన్: 2,702.

పునఃప్రారంభం ప్రవేశములతో ది. 5-6-80
శిక్షణ: 1 నుండి 10వ తరగతి, మెట్రిక్
మీడియం: తెలుగు, ఇంగ్లీషు.

కోరుకొండ సైనిక స్కూలు ప్రవేశ పరీక్షలలో మా విజయపరంపరలు
సహృదయులు గుర్తించిన సత్యం
బాలబాలికలకు వేరువేరుగా హాస్టలు వసతి

వివిద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిమిత్తం
ఇంగ్లీషు - గణితము - సైన్సులకు
అధిక ప్రాధాన్యత గల శిక్షణ మా ప్రత్యేకత

ప్రిన్సిపాల్: పి శివయ్య, బి ఏ

మొహమ్మద్ గౌసు మోహిద్దీన్ సాహెబ్‌గారు
క్రొవ్విడి. పు॥ గో॥ జిల్లా.

తేదీ 1—5—80న స్వర్గస్థులైనారని తెలియచేయుటకు చాలా చింతించుచున్నాము. వారి ఆత్మకు శాంతి చేకూరుటకుగాను అల్లా సన్నిధియందు ప్రార్థించవలందులకు కోరుచున్నాము. వారి "వైకుంఠం" 8—6—80 తేది ఆదివారం క్రొవ్విడిలో వారి స్వగృహమందు జరుగును.

ఇట్లు,
భార్య : రసీజున్నీసా
కుమారులు: రాజా, కాసా, ఎంషేర్, మస్తాన్‌అలీ, రఫీ, షఫీ
కుమార్తెలు. కిష్వర్, మొహమూదీ, బంకత్ వహీదా మునిర్

జననం.15-5-1908. మరణం.1-5-80

మహిళాలోకానికి గర్వకారణం!
మహిళా దర్శకురాలు
విజయనిర్మల
సాధించిన ఘనవిజయం!

40 కేంద్రాలలో మొదటిరోజు
రూ. 5,63,495 లు
40 కేంద్రాలలో రెండవ రోజు
రూ. 5,44,893 లు
వసూలుచేసి కొత్తచరిత్ర సృష్టించిన
కృష్ణ సమర్పించు
పద్మావతి పిక్చర్స్
రామ రాజ్యం
క్రిస్టల్ దర్శకురాలు విజయనిర్మల
బాక్సాఫీసు దుమ్మలపాటి సూర్యనారాయణబాబు
నటీనటులు
సంగీతం
ఆర్టు కుమార్

EDUCATIONAL

క్లాసులుప్రారంభం! L.K.G. to VIIIStd
ఆంధ్రామెట్రిక్, S.S.L.C October & March. ఉన్నతఅనుభవముగలఉపాధ్యాయులు.
సకలసౌకర్యములతోహాస్టలు వసతులు.
స్కూలు జూను 5వ తారీఖున తెరువబడును.
ప్రతి సంవత్సరము 100 శాతం రిజల్టు.
Apply.
Principal
Besant Montessory & Sarojini Metriculation School,
7, Damal St, T. Nagar,
Madras-17. Phone: 443601.

టెక్నికల్ ట్రయినింగ్

పాసు, ఉద్యోగము గ్యారంటీ గల శిక్షణలు.
[1] వ్యవసాయము, [2] ప్రెస్ కంపోజ్, [3]టైపింగ్, [4]డ్రాయింగ్‌మొ. ప్రభుత్వోద్యోగాలకు 2 నెలలు శిక్షణ. విద్యార్హత: 8 నుండి డిగ్రి. రు.170 స్టయిఫండ్ ఫీజు కన్సెషన్లు, వసతి. వివరాలకు రు 2ఎం.ఒ: 12వతేదీవరకు.
ప్రిన్సిపాల్ : బి.టి.&ఏ.టి.టి.కాలేజి,
మంగళగిరి-522503.

ప్రకటన

నా క్లయింటు దుర్గాఫైన్ ఇండస్ట్రీస్, మచిలీపట్నం వారి సంజాయిషీ ప్రకారం ఇందునూ అనుగా యిందుకు సంబంధించిన వారందరికి తెలియ జేయునది ఏమనగా 30—5—1980వ తేదీ "ఈనాడు"పత్రికలో శ్రీ ఎస్. హనీఫ్, అడ్వకేటుగారువారి క్లయింటులు అయిన విజయలక్ష్మి వైన్స్ విజయవాడ సిరీ, ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ వారల తరపున ప్రకటించిన నోటీసులోని సంగతులు అన్నియునిజముకావు.విజయలక్ష్మి వైన్స్, విజయవాడ వారి ఏజెన్సీని సక్రమముగా నా క్లయింటు రద్దు పరచియున్నారు. సిరి ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ వారి మేనేజిమెంటులో నా క్లయింటు ధరము ఉన్నదన్న సంగతి నిజముకాదు. 30—1—1980వ తేది గల భాగస్వామ్యపు యగ్రిమెంటు ఏమియున్నూలేదు. సదరు ఎగ్రిమెంటు అసలు పరచబడలేదు. షరతులు విషయమై అంగీకారము కుదరనందున నా క్లయింటు సదరు యగ్రిమెంటును ఆమోదించలేదు. చిత్తులో ఉన్న యగ్రిమెంటు నకలు తన స్వాధీనములో ఉండిన పాపకాశమును చూపుకొని అక్రమ లాభము పొందుటకు సదరు సిరిఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ పి. చంద్రమోహన్ అబద్ధపు సంగతులతో సదరుప్రకటనను చేయించియున్నారు ఈ రోజువరకు నా క్లయింటు ఇండస్ట్రీని, మేనేజింగ్ పార్టనర్ అయిన బి. ఆర్. వరప్ బిల్లా మేనేజి చేయుచున్నారు. సిరి ఎంటర్‌ప్రైజెస్ వారికి ఎట్టి హక్కులులేవు. పై విధముగా తప్పుడు ప్రకటన ఇచ్చి తప్పుదారి పట్టించినందుకు తీసుకోవలసిన చర్యలను నా క్లయింటు తీసుకొనుచున్నాడు.

(సం.) కిలపటపు సీతారామారావు,
అడ్వకేటు, మచిలీపట్నం.

శ్రీ వేంకటాచలస్వామి దేవస్థానము
గూడూరు, కృష్ణాజిల్లా.
టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, బందరు తాలూకా గూడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటాచల స్వామివారి దేవస్థానంకు ఈ క్రింది చూపిన పనికి సీల్డు టెండర్లు, టెండరు ధరావత్తు సొమ్ముతో 9—6—1980వ తేది సాయంత్రము 4 గంటలకు సదరు బందరు రాబర్ట్సన్‌పేటలో యున్న శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారి వద్ద దాఖలు చేయవలసినదిగా కోరడమైనది. సదరు సీల్డు టెండర్లు, అదేరోజు సాయంత్రము 5 గంటలకు బందరు ఎండోమెంట్సు ఇన్స్పెక్టరు వారి సమక్షములో, టెండరు దారుల ఎదుట తెరువబడును.

సదరు సాంక్షన్ ఎస్టిమేట్సు, టెండరు షరతులు పై దేవస్థానము ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

1. పనిపేరు : 45'అ. ఎత్తు గల ధ్వజస్తంభము[రేకుకర్ర] దేవాలయములో బిగించుట.
2. ఎస్టిమేట్సు శాంక్షన్ మొత్తము:— రు. 5900—00.
3. చెల్లించవలసిన ధరావత్తు :— రు. 295—00.
4. పని పూర్తి చేయు కాలము :— 3 మాసములు.

కె వి. పాండురంగస్వామి
కార్యనిర్వహణాధికారి.
బందరు, తేది 20.5.1980

ఆల్ ఇండియా రేడియో
విశాఖపట్టణం

విశాఖపట్నం, ఆకాశవాణి కేంద్రంలో నాన్—ఎడిటర్ (స్క్రిప్ట్స్)జూనియర్(గ్రేడ్ తెలుగు స్టాఫ్ ఆర్టిస్ట్‌గా ఉద్యోగంలో నియమింపబడుటకు దరకాస్తులను ఇంజినీర్—ఇన్‌ఛార్జి, ఆల్‌ఇండియా రేడియో, విశాఖపట్నం వారిచే కోరబడుచున్నవి.

ఉద్యోగ విధులు: ఉద్యోగ విధులలో అన్నిరకాల తెలుగు కార్యక్రమాల ముఖ్యంగా నాటికలు, ఫీచర్స్, ప్రసంగాలు, కథలు, పాటలు మొదలైనవానికి స్క్రిప్ట్‌వ్రాయుట వాటిని ఎడిట్ చేయుట, బ్రాడ్‌కాస్ట్ చేయుటకు, స్క్రిప్ట్ చదువుటకు,మైక్రోఫోన్ మొదలైన పరికరములను అమర్చుట, అవసరమైనపుడు కార్యక్రమాలలోపాల్గొనుట, స్క్రిప్ట్స్ కేటలాగులను, ఇతర నేపథ్య సామాగ్రిని రిఫరెన్సు నిమిత్తం క్రమపద్ధతిలో వుంచుట, ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించుట, ఖరీదు ఎప్పటికప్పుడు నిర్దేశించిన విధముగ నిర్వహించుట.

అర్హతలు:—(ఎ) గుర్తింపబడిన ఒక యూనివర్సిటి మంచి డిగ్రీ లేదా సమాన అర్హత లేదా తెలుగు భాషలో ఈ ఉద్యోగమునకు తగిన రచయితగా కనీసం 5 సంవత రాలున్నిరత్నమునకలిగి, మెట్రికులేషన్‌పరీక్ష నుటత్తీర్ణులుకాగల స్థాయిలో విద్యార్హతలు వుండవలెను. (బి) ఉద్యోగమునకు తగినట్లు తెలుగు భాషలో పాండిత్యము (సి) స్థానీయ సంస్కృతి, సంప్రదాయములలో పరిజ్ఞానము. (డి) భారత, అంతర్జాతీయ సమస్యలపై పరిజ్ఞానము (ఇ) రేడియోకు అనుకూలంగా పుస్తకములు,జర్నలు,మాగజైన్లనుంచి విషయగ్రహణకు,సమాచారపూర్వక రచనలుచేయుట

కోరదగిన అర్హతలు [ఎ] బ్రాడ్‌కాస్టింగ్‌కు అనుగుణమైన కంఠస్వరము [బి] హిందీలో మరియు ఇంగ్లీషులో పరిజ్ఞానము.

వయసు : 1—6—1980 నాటికి 19మరియు 30 సంవత్సరముల మధ్య. షె.కు/షె.తె మరియు ఇతర ప్రత్యేకవర్గములవారికి ప్రభుత్వము జారీచేయు సాధారణ నిబంధనలననుసరించి 5 సంవత్సరముల పడలించబడును.

ఫీజుస్కేలు : రు. 425—750 మరియు ఎప్పటికప్పుడు స్టాఫ్‌ఆర్టిస్టులకు అనుమతించు ఇతర అలవెన్సులు.

అభ్యర్థులు వ్రాతపరీక్షకు, ఇంటర్వ్యూకు తమ స్వంతఖర్చులపై హాజరు కావలెను ఇంటర్వ్యూ లేదా,సమయం, ప్రదేశములఅభ్యర్థులకు తెలియచేయబడును.ప్రభుత్వ సర్వీసులో వుంటున్నఅభ్యర్థులు, తమపై అధికారిద్వారాతమదరకాస్తులమరుపుకొనవలెను.

ఎన్నికైన అభ్యర్థులు ఆల్‌ఇండియా రేడియో స్టేషన్లు దేనికైనను బదిలీకి లోబడి యుండవలెను.

ఎన్నికైన అభ్యర్థులు అవసరమైన ఫార్మాలిటీస్‌ను పూర్తిచేసిన దరిమిలా, నెల వారి పునరుద్ధరణ కాంట్రాక్టుపై మొదటిదశలో నియమింపబడుదురు. అటుతర్వాత అతను/ఆమె నిర్ణీత ఫీజుస్కేలుపై 3సంవత్సరములు కాంట్రాక్టుపై, 2 సంవత్సరముల కాలము ప్రొబేషనుపై స్టాఫ్ ఆర్టిస్టుగా నియమింపబడెదరు. అటు తర్వాత వారిని దీర్ఘకాలపు కాంట్రాక్టుకులంటే 58 సంవత్సరముల వయసువచ్చు వరకు నియమించుటకు పరిశీలింపబడుదురు.

దరకాస్తులను ఈ క్రింది సమాచారముతో సాధారణకాగితంపై దాఖలు పర్చవలెను. (1) అభ్యర్థి పూర్తి పేరు(పెద్ద క్షరములలో) (2)తండ్రి/సంరక్షకుని పేరు, వృత్తి (3)ప్రస్తుత మరియు శాశ్వత చిరునామా (4)విద్యార్హతలు (5)పుట్టినతేది మరియు 1—6—1980నాటికి వయసు (6)షె.కు/షె.తె.కుచెందినట్లయితే వివరములు. (7) వృత్తిరిత్యార్హతలు (8)దరకాస్తుచేస్తున్న ఉద్యోగం (9 ఆల్‌ఇండియా రేడియోలో మరియు సమాచార, రేడియో తదితర మీడియం యూనిట్లలో అభ్యర్థి బంధువులు ఉద్యోగులైయుంటేవివరములు(10)లోగడ ఆల్‌ఇండియా రేడియోస్టేషన్‌లకు దరకాస్తు చేసియున్నారా ? నాటి ఫలితములు (11) అభ్యర్థి సంతకము.

అవసరమైన ట్రూకాపీలు జతపర్చవలెను.

దరకాస్తులో ఈ క్రింది డిక్లరేషన్ యివ్వవలెను.

"ఈదరకాస్తులో యిచ్చిన సమాచారము, నాఎరుకదన్నంతవరకు నేను నమ్మినంత వరకు వాస్తవములు"మరియు ఏఐఆర్—టివి—సమాచార(బ్రాడ్‌కాస్టింగ్ ఇతర మీడియం యూనిట్లలో' పనిచేస్తున్న బంధువుల వివరములు.

"దరకాస్తులకు జతపర్చిన ట్రూకాపీలకు, సంబంధించిన ఒరిజినల్ డాకుమెంట్లు నా ఆధీనములోనే ఉన్నవి. వాటిని మీరు కోరినపుడు దాఖలు పర్చగలను."

ఏ విధంగా వలుకుబడిని వినియోగించ జూచినను అభ్యర్థి అనర్హుడనిచేయును.

సక్రమంగా భర్తీ చేసిన దరకాస్తులను ఇంజినీర్—ఇన్‌ఛార్జి, ఆల్ ఇండియా రేడియో, విశాఖపట్నం—530003 వారికి15 జూలై 1980లోగాలందునట్లు పంపవలెను

davp 690(46)80

జులై 1 నుంచి ఎయిడెడ్ స్కూళ్ల టీచర్లకు బ్యాంకుల ద్వారా జీతాలు : మంత్రి ప్రకటన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జూన్ 3 :ఎయిడెడ్‌పాఠశాలలు ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు జూలై మొదటి తేదీ నుండి బ్యాంకుల ద్వారా సరాసరి జీతాలు చెల్లించే ఏర్పాటులు పూర్తి అయినట్లువిద్యా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ భవనంవెంకట్రామిరెడ్డి మంగళవారం ఉదయం సచివాలయంలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ తెలియ జేశారు.

ప్రయివేటు కళాశాలలో పని చేసేసిబ్బందికి సరాసరి జీతాలు చెల్లించేపద్ధతులుఇప్పుడు రూపొందించబడుతున్నవని మంత్రి తెలిపారు.

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పరీక్షా పత్రాల మదింపులో ఎటువంటి అన్యాయం జరుగదని, పాట్యప్రణాళికలో లేని అంశాలు ఏవైనా ప్రశ్న పత్రాలలో దొర్లితే సమాధాన పత్రాల మదింపులో ఆ విషయం పరిగణనలోకి తీసుకొని పొరపాటులు సవరించడంజరుగుతుందని శ్రీ వెంకట్రామిరెడ్డి వివరించారు.

ఇంటరు ప్రశ్నాపత్రాలు దిద్దడానికివచ్చిన మూడువేల మంది జూనియర్ లెక్చరర్‌లను ఉద్దేశించి ఆయా కళాశాలల నిన్న జరిగిన సభలో విద్యామంత్రి ప్రసంగించారు.ప్రశ్నాపత్రాలు దిద్దడంలోఎదురవుతున్న సమస్యలను విద్యామంత్రి ప్రస్తావించి ఎటువంటి ఆటంకాలకు తావులేకుండా రాగద్వేషరహితంగా పత్రాలు దిద్దవలసిందని సలహాయిచ్చారు.

పరీక్షల సంస్కరణకు జూనియర్ అధ్యాపకులు సుద్దతు ప్రకటించారని, పూర్తి సహకారాన్ని అందచేయగలమని హామీ ఇచ్చారని శ్రీ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.

ఇంటర్మీడియెట్ స్థాయిలో విద్యార్థులు వ్యక్తిగత మదింపుపట్ల కూడా జూనియర్ లెక్చరర్‌లు సుముఖత వ్యక్తపరచారని అందువల్ల ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సద్భావం నిర్మాణమవుతుందని అభిప్రాయం వారు వెలిబుచ్చారని విద్యామంత్రి తెలియజేశారు.

ఇంటర్మీడియెట్ స్థాయిల' ట్యూటోరియల్ పద్ధతి ప్రవేశపెట్టే ప్రభుత్వ ప్రతిపాదనకు కూడా వారు ఆమోదం తెలిపారని విద్యామంత్రి అన్నారు.

జూనియర్ లెక్చరర్‌ల సమస్యలో పెక్కింటిని ప్రభుత్వం అమలు చేసిందని వారు సంతృప్తి వెలిబుచ్చారని మిగిలిన సమస్యలు కూడా సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తామని తాము హామీ యిచ్చినట్లు శ్రీ వెంకట్రామిరెడ్డి వివరించారు.

సమగ్ర విద్య బిల్లు శాసనసభ వర్షాకాల సమావేశంలో చర్చకు రాగలదని మంత్రి పునరుచ్చారించారు.

అస్సాంలో మెరుగవుతున్న పరిస్థితి

గౌహతి, జూన్ 3 : అస్సాంలో పరిస్థితి క్రమక్రమం మెరుగుపడుతుండడంతో నౌగాంగ్, కాచరూప్, గోల్పారా జిల్లాల్లోని సహాయ శిబిరాలలోనివారు నెమ్మదిగా తమ తమ గ్రామాలకు చేరుకుంటున్నారు.

నౌగాంగ్, కాచరూప్, గోల్పారా, దిబ్రుఘర్ జిల్లాల్లో కర్ఫ్యూ ప్రకటించబడిన ప్రాంతాల్లో కొద్దిరోజులుగా వగటి కర్ఫ్యూ సడలించబడిందని, అయితే బందు జాగ్రత్తకోసం రాత్రి వేళల కర్ఫ్యూ అమలు జరుగుతున్నదని, అధికారులు నేడిక్కడ చెప్పారు.

బాగా దెబ్బతిన్న ప్రాంతాల్లో మామూలు పరిస్థితి పునరుద్ధరించడానికి సివిల్ అధికారులకు ఇప్పటికీ సైనికులు, పారామిలిటరీ సిబ్బంది తోడ్పడుతున్నారు.

దాడులు, బెదిరింపులు జరిగిన సందర్భాలు కొన్ని బాధిత ప్రాంతాలనుంచి తెలియవస్తూనే వున్నాయి.

భద్రతా చర్యలను అధికారులు పరిరక్షిస్తున్నారు.

బాంగ్ దీవిపై హక్కు : త్వరలో భారత్ బంగ్లా సర్వేక్షణ

ఢాకా, జూన్ 3 : బంగాళాఖాతంలోని బాంగ్‌బాంగ్ గురించిన వివాదాన్ని పరిష్కరించుకోటానికి భారత్, బంగ్లాదేశ్‌లు త్వరలో ఒక సంయుక్త సర్వేక్షణ సాగించాలని బంగ్లాదేశ్‌విదేశాంగమంత్రిక్రీమ్‌ఎమ్‌సుదాహార్, విన్న పార్లమెంటుకు తెలియజేశారు.

భారత మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌లోగడ 1979లో ఢాకా పర్యటించినప్పుడు బంగ్లాదేశ్ యీ ప్రతిపాదన చేసింది. అని ఒక ప్రశ్నకు జవాబుగా ఆయన చెప్పారు.

ఈ వ్యవహారం గురించి, రెండు దేశాలూ సమాచారం పరస్పరం తెలియ చేసుకున్నాయనీ, వివాదం త్వరగాపరిష్కారం కాగలదని బంగ్లాదేశ్ భావిస్తున్నదనీ, శ్రీ హక్ చెప్పారు.

బంగ్లాదేశ్ దక్షిణపు జిల్లా బుల్గాకు ఆవలగా యీ దీవి ఉన్నది.

మంగళ సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ 1971 బంగ్లాదేశ్ స్వాతంత్రం వచ్చినప్పటినుంచీ ఉన్న ఆస్తులూ బుణాల సమస్య గురించి చర్చించుటకు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు అంగీకరించాయని, విదేశాంగ మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కౌన్సిల్ పత్రిక 'విద్యార్థివాణి' ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర గవర్నర్ శ్రీ కె.సి.అబ్రహాం, ప్రధాన న్యాయమూర్తి శ్రీ కొండయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నంబూరామిరెడ్డిని కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

సిద్ధినేనివారిగూడెంహరిజనకాలనీనిర్మాణం

మధిర, జూన్ 3 : మొన్న మధిర పంచాయతి సమితిలోని సిద్ధినేనిగూడెం హరిజన కాలనీకి నందుల వికాసాధికారి శ్రీ వి. రామకృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ గ్రామంలో ఎ. 6.20 గుంటలు గల భూమిని 20 వేల రూపాయలతో సేకరించారు. 96 మందికి ఇండ్ల స్థలాల పట్టాలుగా యిచ్చారు. సమావేశానికి మధిర తహసిల్దారు గారయిన శ్రీ డి. వి. క్రిష్ణ అధ్యక్షత వహించారు. మండల వికాసాధికారి మాట్లాడుతూ వెంటనే గృహ నిర్మాణం చేసుకోవాలని ఒక్కొక్క ఇంటికి రెండు వందల రూపాయలు నగదు మరియు రెండు వందల రూపాయలకు సరిపడు బియ్యం యిస్తామని హామీ యిచ్చారు. తహసిల్దారు పంచాయితీ విస్తరణ అధికారి, తాలూకా పౌర సంబంధ శాఖాధికారి గ్రామ సర్పంచ్ మున్నగువారు ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక గ్రామాభివృద్ధి అధికారి శ్రీ గడ్డం నరసింహారావు అతిథులకు స్వాగతం పలికి వందన సమర్పణ చేశారు.

మదిర సమితి సలహా సంఘం

మధిర సమితి సలహా సంఘ సమావేశం స్థానిక శాసనసభ్యులయిన శ్రీయుత బండారు ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. మండల వికాసాధికారి శ్రీ వి.రామకృష్ణారావు, వ్యవసాయము పశుపోషణ, విద్య, గృహ నిర్మాణ కార్యక్రమము మున్నగు విషయాలపై నివేదిక సమర్పిస్తూ 30 టన్నులు అధిక దిగుబడినిచ్చు వరి రకాలు మరియు పలుయు రసాయనిక ఎరువుల గోదాములలో నిల్వ చేయబడిన వని తెలిపినారు. ఈ సంవత్సరం ఈ సమితిలో 149 మంచినీటి బోరు బావులు తీయించి, ఇంకా 40 బోరు బావులు కావాలని కలెక్టరుగారిని మంజూరు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు. ఇప్పటివరకు మొత్తం 265 బోరు బావులు కలవు. ఈ సమితిలో ఐరిస్ బుణాల క్రింద పంటలు పండించుటకు గాను కేంద్ర సహకార బ్యాంకు నుండి 9 సొసైటీల ద్వారా 9.42 లక్ష రూపాయలు యివ్వనైనది. బలహీనవర్గాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం క్రింద 43 వేల రూపాయలు వివిధ వృత్తులకు బుణాలుగా ఇవ్వడమయినది. 51 గ్రామాలలో 5469 ఇండ్లు నిర్మించారు. ఒక్కొక్క ఇంటికి రెండు వందల నగదు రెండు వందలకు సరిపడు బియ్యం యివ్వడం జరిగింది.

—:o:—

గుజరాత్ వోటర్లకు ప్రధాని కృతజ్ఞతలు

అహ్మదాబాద్, జూన్ 3 : గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఇం. కాం.కు అత్యంత ప్రశంసనీయమైన విజయం చేకూర్చినందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, నేడు గుజరాత్ వోటర్లకు కృతజ్ఞత వ్యక్తం చేసి, ఆ రాష్ట్రంలోని ఇం. కాం. కార్యకర్తలను స్నాదయ పూర్వకంగా అభినందించారు.

జి. పి. సి. సి.(ఐ) అధ్యక్షులు శ్రీ మాధవ సింహ సోలంకితో, టెలిఫోన్ సంభాషణ చేయటం ద్వారా ప్రధాన మంత్రి యీ కృతజ్ఞత, అభినందన సహితమైన సందేశాన్ని అందజేశారు.

అరబెట్టిన పొగాకు కొనుగోళ్ళ ప్రారంభం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూన్ 3 : వర్జీనియా [ఎస్. సి. వి.] పొగాకు 1980 సంవత్సరపు అమ్మకాలు పూర్తి అయినందున అరబెట్టిన బర్లీ పొగాకు కొనుగోళ్ళ ప్రారంభమైనట్లు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా తెలుస్తున్నది. వీటికి సెంట్రల్ బెల్ట్ ప్రాంతమైతే క్వింటాలుకు అరు ఎతరగతికి రూ 140 నుంచి రూ. 300 వరకు, ఎనిమిది—ఎ తరగతికి అయితే రూ 100 నుంచి రూ 180 వరకు, వైట్ బర్లీ అయితే రు 150 నుంచి రూ 420 వరకు, హెచ్. డి. బి. ఆర్. జి. రకమైతే రూ 150 నుంచి రూ420 వరకు ధర పలుకుతున్నది.

9న పార్లమెంట్ ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 3 : పార్లమెంటు బడ్జెట్ సమావేశం, ఆర్థిక పరమయిన, శాసనపరమయిన భారీ కార్యక్రమంతో జూన్ 9వ తేదీన ప్రారంభమవుతున్నది.

లోక్‌సభ సమావేశం రెండు నెలలపాటు జరుగుతుంది. ఈ సమావేశంలో ప్రధానంగా బడ్జెట్ ప్రతిపాదన, దానిపై చర్చ, పద్దుల ఆమోదం జరుగుతాయి. ఇందుకోసం నాలుగువారాల వ్యవధి కేటాయించబడింది.

రాజ్యసభ సమావేశం జూలై 2వ తేదీ నుంచి జరగదు. జూలై 21 నుంచి తిరిగి ప్రారంభమవుతుంది. అప్పటికి లోక్‌సభలో పద్దులపై వోటింగు పూర్తవుతుంది.

—:o:—

డిగోగార్షియా బిటిషు నౌకాయకులతో అమెరికా రక్షణమంత్రి చర్చలు

లండన్, జూన్ 3 : హిందూమహాసముద్రంలోని, డీగోగార్షియా దీవిని ప్రధానమైన సైనిక స్థావరంగా తయారు చేసేందుకు అమెరికన్ పథకాలను, ఇక్కడకువచ్చిన అమెరికా రక్షణమంత్రి శ్రీ హెరాల్డ్‌బ్రౌన్ బ్రిటిషు ప్రభుత్వ నాయకులతో ప్రస్తుతం జరిగే సంభాషణలలో చర్చిస్తున్నారు.

బ్రిటిషు రక్షణమంత్రి శ్రీ ఫ్రాన్సిస్ పిమ్‌తో శ్రీ బ్రౌన్ గతరాత్రి విందు సందర్భంగా ఇష్టాగోష్ఠిగా సంభాషణలు జరిపారు.

ఆయన నేడు బ్రిటిషు ప్రధాని శ్రీమతి థాచర్‌తో సమావేశం అవుతున్నారు.

బ్రిటిష్ యాజమాన్యంలోని డిగోగార్షియా దీవికి సంబంధించిన యీ అమెరికన్ పథకంలో ఆ దీవిలో సైనికసౌకర్యాలు విస్తృతం చేయాలని ఉద్దేశించబడింది.

తమిళనాడులో 85 మంది జనతా వారి డిపాజిట్ గల్లంతు

మద్రాసు, జూన్ 3 : తమిళనాడు ఎన్నికలలో పోటీ చేసిన 1029 మంది అభ్యర్థులలో 544 మంది ధరావతులు కోల్పోయారు

94 మంది జనతా అభ్యర్థులు పోటీ చేయగా, వీరిలో నలుగురు మాత్రమే ధరావతులు నిలబెట్టుకోగలిగారు. 453 మంది ఇండిపెండెంట్ల లోను 442 మంది డిపాజిట్లు కోల్పోయారు. అన్నానగర్‌లో ఇండిపెండెంటుగా పోటీ చేసిన దురైస్వామికి 28 వోట్లు లభించాయి. ఈ నియోజకవర్గ వోటర్ల సంఖ్య 169720.

డిపాజిట్లు కోల్పోయిన వారు:

జనతా—85, భారతీయ జనతా—10, జనతా—ఆర్. ఎస్—4, కాంగ్రెస్ [యస్]—1, సి.పి.ఐ.—1, అన్నాడి.ఎమ్.కె.—1

డా॥సిన్హాకుటుంబంహత్యలో ఏసోదరునిది ప్రమేయం ?

—పోలీసువారి అనుమానాలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జూన్ 3 : పాత నగరంలోని చేలాంపురా ప్రాంతంలో గత బుధవారం రాత్రి డాక్టర్ ఎస్.కె. సిన్హా కుటుంబసభ్యుల హత్యలతో, డాక్టర్ సోదరుడు శ్రీ అజిత్ కుమార్ సిన్హాకు సంబంధం లేదని,పోలీసులు భావిస్తున్నారు.

కలకత్తా పరిసర ప్రాంతాలలోగల శ్యామ్‌నగర్ నుండి శ్రీ అజిత్ కుమార్ సిన్హా మే 26వ తేదీన అతని మరో సోదరుడు శ్రీ నవ కుమార్ సిన్హాకు వ్రాసిన ఉత్తరం మే 28వ తేదీన హైదరాబాద్‌కు చేరింది. ఈ ఉత్తర్వు అనుసరించి శ్రీ అజిత్‌కుమార్ సిన్హా డాక్టర్ కుటుంబ సభ్యులను హత్య చేసిన రోజున నగరంలో లేరని పోలీసులు భావిస్తున్నారు.

శ్రీ నవకుమార్ సిన్హా భార్య శ్రీమతి ఉజ్జలరాణి శ్యామ్‌నగర్‌కు చెందిన వారేనని పోలీసులు కనుగొన్నారు. హత్యలు జరుగటానికి రెండు రోజుల ముందు ఆమె నగరంలోనే ఉన్నట్లు, ఇప్పుడు ఆమె జాడ తెలియటంలేదనీ, దుబాయ్ వెళ్లేందుకు పాస్ పోర్టు కోసం ఆమె దరఖాస్తుచేసుకొన్నట్లు పోలీసులు తెలుసుకొన్నారు.

హతుడు డాక్టర్ ఎస్. కె. సిన్హా. అతని తమ్ముడు డాక్టర్ నవకుమార్ సిన్హా, బంగ్లాదేశ్‌లో జెస్సూర్ జిల్లాలోని చోటా బావన్‌హోల్ గ్రామానికి చెందినవారు. వీరి తల్లిదండ్రులు అదే గ్రామంలో ఉన్నారు.

పోలీసులకు అందిన సమాచారం ప్రకారం నాలుగయిదు సంవత్సరాల క్రితం, డాక్టర్ నవ కుమార్‌సిన్హా, హైదరాబాద్‌లో వైద్య చికిత్స ప్రారంభించారనీ, సౌది అరేబియాకి చెందిన ఒక వ్యక్తికి మూల వ్యాధికి చికిత్స చేయగా ఆయన సహాయంతో శ్రీ నవ కుమార్ సిన్హా దుబాయ్ వెళ్లినట్లు తెలుస్తోంది.

మద్రాసులో చికిత్స చేస్తున్న డాక్టర్ ఎస్. కె. సిన్హాను దుబాయ్ వెళ్లేందుకు శ్రీ నవ కుమార్ సిన్హా హైదరాబాద్ రప్పించి ఇక్కడ ప్రాక్టీసు చేయించారని చెప్పబడుతోంది. శ్రీ నవ కుమార్ సిన్హా దుబాయ్‌లో ఒకవిడాది ఉన్నారు.

దుబాయ్‌లో ఉండగా శ్రీ నవకుమార్ సిన్హా తన అన్న డాక్టర్ సిన్హాకు, హైదరాబాద్‌లో ఇల్లు కొనే నిమిత్తం కొంత డబ్బు పంపటం, ఆ సొమ్ముతో డాక్టర్ సిన్హా తన భార్య పేర ఇల్లు కొన్నట్లు పోలీసులు చెప్పారు.

ఆ ఇల్లు తన పేరున మార్చాలనీ, లేదా అన్న దమ్ముల ఇద్దరి పేరునఅయినా ఉండాలని శ్రీ నవకుమార్ సిన్హా దుబాయ్ నుంచి వచ్చాక తన అన్నతో వాగ్వివాదం జరుపుతూ వచ్చారు.

ఈ విషయమై కొందరు పెద్దలు శ్రీ నవకుమార్ సిన్హా యిచ్చిన డబ్బు అతనికి యిచ్చి వేయటానికీ, ఇల్లు యథాప్రకారం డాక్టర్ సిన్హా భార్య పేరే ఉండేందుకు నిర్ణయించారనితెలుస్తోంది. ఈ ప్రతిపాదనకు శ్రీ ఎస్. కె. సిన్హా అంగీకరించలేదు. పై సమాచారం దృష్ట్యా ఇప్పుడుపరారీలో ఉన్న శ్రీ ఎస్. కె. సిన్హా, ఆ కుటుంబంలోని మరో యిద్దరు వ్యక్తులను డాక్టర్ సిన్హా కుటుంబ సభ్యుల హత్యతో సంబంధంఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు పోలీసులు వీరి జాడ తెలుసుకొనేందుకు తెల్పారు.

డాక్టర్ సిన్హా సోదరుడూ శ్రీ అజిత్ కుమార్‌ను కలుసుకొని అతని నుండి కూడా సమాచారాన్ని సేకరించేందుకు పోలీసులు వెళ్లినట్లు పోలీసు ఉన్నతాధికారి తెలియజేశారు.

డాక్టర్ సిన్హా మరదలి ప్రమేయాలను హంతకులు మానభంగం చేయలేదని డాక్టర్ నివేదికలో వెల్లడి అయినట్లు ఆయన చెప్పారు.

యు.పి., బీహార్, ఒరిస్సాల్లో పెద్ద ప్రతిపక్షంగా లోకదళ్

న్యూఢిల్లీ, జూన్ 3 : ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో ఏకంగా పెద్ద ప్రతిపక్షంగా లోకదళ్ అవతరించింది. ఆ రాష్ట్రాలలో లోకదళ్‌కు సరాసరిగా 58,34,13 స్థానాలు వచ్చాయి. మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో భారతీయ జనతాపార్టీ ఏకంగా పెద్ద ప్రతిపక్షంగా వచ్చింది. అక్కడ ఆ పార్టీకి సరాసరిగా 59,32 స్థానాలు లభించాయి.

మహారాష్ట్రలో కాంగ్రెస్ [యు] 44 స్థానాలతోను, గుజరాత్‌లో జనతా 22 స్థానాలతో ఏకంగా పెద్ద ప్రతిపక్షంగా వచ్చాయి.

బీహార్‌లో లోకదళ్ తరువాత సి. పి. ఐకి ఎక్కువ సీట్లు [20] లభించాయి

తమిళనాడులో సి. పి. ఎం కు పదికొండు, సి. పి. ఐ. కి పది స్థానాలు వచ్చాయి

రాజనారాయన్ గ్రూపుకు యు. పి. లో నాలుగు సీట్లు వచ్చాయి.

జులై 1 నుంచి ఎయిడెడ్ స్కూళ్ల టీచర్లకు బ్యాంకుల ద్వారా జీతాలు : మంత్రి ప్రకటన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జూన్ 3 :ఎయిడెడ్‌పాఠశాలలు ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు జూలై మొదటి తేదీ నుండి బ్యాంకుల ద్వారా సరాసరి జీతాలు చెల్లించే ఏర్పాటులు పూర్తి అయినట్లువిద్యా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ భవనంవెంకట్రామిరెడ్డి మంగళవారం ఉదయం సచివాలయంలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ తెలియ జేశారు.

ప్రయివేటు కళాశాలలో పని చేసేసిబ్బందికి సరాసరి జీతాలు చెల్లించేపద్ధతులుఇప్పుడు రూపొందించబడుతున్నవని మంత్రి తెలిపారు.

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పరీక్షా పత్రాల మదింపులో ఎటువంటి అన్యాయం జరుగదని, పాట్యప్రణాళికలో లేని అంశాలు ఏవైనా ప్రశ్న పత్రాలలో దొర్లితే సమాధాన పత్రాల మదింపులో ఆ విషయం పరిగణనలోకి తీసుకొని పొరపాటులు సవరించడంజరుగుతుందని శ్రీ వెంకట్రామిరెడ్డి వివర

కర్నాటక రెవిన్యూమంత్రి ప్రకటన

"గుండూరావుకు నాకు స్పర్ధలు లేవు"

బెంగుళూరు, జూన్ 3 : భూసంస్కరణల ట్రిబ్యునల్స్ పునర్నిర్మాణం విషయంలో తనకు, ముఖ్యమంత్రి శ్రీ గుండూరావుకు మధ్య స్పర్ధలు వచ్చాయన్న కొన్ని పత్రికా వార్తలను కర్నాటక రెవిన్యూ మంత్రి పి. సి. సి. [ఐ] అధ్యక్షుడు శ్రీ ఎస్. బంగారప్ప నేడు ఖండించారు.

శ్రీ బంగారప్ప విలేఖరులతో మాట్లాడుతూ, భూసంస్కరణల పట్ల విశ్వాసం లేని వారికి ట్రిబ్యునల్స్‌లో చోటులేదని మైసూరు, మాండ్య, సౌత్ బెల్గాంలలో ఇటీవల జరిగిన కాంగ్రెస్ [ఐ] కార్యకర్తల సభలలో చెప్పానని అన్నారు.

తన ప్రకటన వ్యక్తిని ఉద్దేశించి చేసినది కాదని ఆయన చెప్పారు. పార్టీ కార్యకర్తల సమావేశంలో కొందరు వ్యక్తులు ఈ విషయం ప్రస్తావించినప్పుడు భూసంస్కరణల ట్రిబ్యునల్స్‌లో భూస్వాములకు, పిల్లలు యజమానులకు, బ్లాక్‌మార్కెట్‌దారులకు చోటులేదన్న వారి అభిప్రాయంతో తాను ఏకీభవించానని ఆయన అన్నారు.

తనకు ముఖ్యమంత్రికి పడదంలేదని, తాను మంత్రివర్గ సమావేశాలకు హాజరు కావడంలేదని పత్రికల్లో వచ్చిన వార్తలలో రవంత కూడా నిజంలేదని ఆయన అన్నారు.

"నేను మంత్రి వర్గంలో వున్నాను కాలం. శ్రీ గుండూరావే నాకు నాయకుడు. మా ఇరువురి మధ్య సత్సంబంధాలు వున్నాయి" అని ఆయన తెలిపారు.

శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం పట్ల, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం పట్ల తనకు, ముఖ్యమంత్రికి పూర్తి విశ్వాసం వున్నదని ఆయన అన్నారు.

కడుపు నొప్పి భరించలేక వృద్ధుని ఆత్మహత్య

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జూన్ 3: ఇక్కడి సత్యనారాయణపురంకు చెందిన కురివేటి కృష్ణమూర్తి అనే వృద్ధుని వృత్త దోనెల్కృష్ణ బ్యూరేజ్ సమీపాన గల మెయిన్ కాలువవద్ద పోలీసులు కనుగొని పరీక్షార్థం పంపించారు.

ఇతడు కడుపు నొప్పితో బాధ పడుతున్నాడట. నొప్పిని భరించలేక కాలువలో దూకి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు సాగుతోంది.

రు. 2500 దొంగ సొత్తు స్వాధీనం

లంక శ్రీనివాసచంద్రదనువులి [వీరవల్లి] చాట్రాతి ప్రభాకరరావు [విజయవాడ] అనే వారిని క్రైంబ్రాంచ్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి దొంగ సొత్తుగా భావింపబడుతున్న సుమారు రు. 2500లు విలువైన సొమ్ముని స్వాధీనం చేసుకున్నారు

ఇలు కూలి 4 గురికి గాయాలు

సత్యనారాయణపురం శివారు ప్రాంతంలోని ఒక పాత ఇంటి వర్తమ్మతు సందర్భములో కప్పు కూలి నలుగురు కూలీలు గాయపడ్డారు. వుస్మారిని ఇన్ పేషంట్లుగా ఆసుపత్రిలో చేర్చుకుని, ఒకరికి చికిత్సచేసి పంపేసేసటట్లు ఆసుపత్రివర్గాలు వెల్లడించాయి.

ఆత్మకూరు తాలూకాలో 15 గ్రామాల్లో హక్కుల దస్త్రం పని పూర్తి

నెల్లూరు, జూన్ 3 : నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకాలోని 15 గ్రామాలలో హక్కుల దస్త్రం పని పూర్తయింది.

రైతులకు ఉచిత, సరళ పాలనాన్ని కల్గించేందుకు రాష్ట్రంలోనిచోట్ల బడిన 100 తాలూకాలలో ఆత్మకూరు తాలూకా ఒకటి.

ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంతో చేపట్టింది. ఇందులో 1979 ఏప్రిల్‌లో కావలిలో ప్రధాన కార్యాలయముతో, ఆత్మకూరు నెల్లూరు జిల్లా చెర్ల [ప్రకాశం జిల్లా]లో శాఖలతో ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పబడింది.

ఈ పథకం క్రింద సర్వే నిబంధికి సహాయం చేయడం వల్ల కొందరికి దినభత్యం లభిస్తుంది.

3124 జాయింటు పట్టాలకు సంబంధించిన పని ఇప్పటికే పూర్తయింది మరి 7016 జాయింట్ పట్టాలకని చేపట్టబడింది. [స్వ.వి.]

ఒరిస్సా ముఖ్యమంత్రిగా జె. బి. పట్నాయక్

భువనేశ్వర్, జూన్ 3 : ఒరిస్సాప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] అధ్యక్షుడు, కేంద్ర యాత్రా పర్యాటక పౌరవిమానయానశాఖ మంత్రి శ్రీ జానకీ బల్లభ్ పట్నాయక్ రాష్ట్రం గ్రెసు [ఐ] శాసన సభా పక్షం నాయకుడు కావడం "ఖాయమని", త్వరలో పట్నాయక్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరని పి. సి. సి. [ఐ] ప్రధానకార్యదర్శి శ్రీ అక్షయకుమార్ పాండా నేడు విలేఖరులకు చెప్పారు.

శ్రీ పాండా ఒక ప్రకటన చేస్తూ కొత్త మంత్రివర్గం ఏర్పాటు గురించి చర్చలు జరుపడం కోసం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నుంచి వచ్చినఆదేశాలను పురస్కరించుకొని తాను ఢిల్లీవెళ్లినట్లు పి. సి. సి. [ఐ] ప్రధాన కార్యదర్శులలో ఒకరయిన శ్రీ కన్హుచరణ్‌లెంగా చేసిన ప్రకటనను ఖండించారు.

ఒరిస్సా శాసన సభ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ నాలుగింట మూడు వంతుల మెజారిటీతో గెలుపొందింది.

మహిళలకు పనిహక్కు : శ్రీమతి రొడామిస్త్రి

చండీఘర్, జూన్ 3 : మహిళలకులంటునా ప్రత్యేకించి నిస్సహాయులకు, అనాథలకు పనిచేసే హక్కు ఉండాలని లేదా నత్వా పట్టుదలగా తగినంత నిరుద్యోగ సహాయం సమకూర్చాలని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి రోడామిస్త్రి కోరారు.

ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి శ్రీమతి రోడామిస్త్రి ఆ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్గంకు నాయకత్వం వహించి యిక్కడకు వచ్చారు. హర్యానాలో కల విధి యాత్రిక క్యాంపైక్షులను పరిశీలిస్తారు.

న్యూఢిల్లీ—ఢిల్లీలో ఇటీవల ఏడు మహిళా విభాగాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు వారికి గల హక్కులను తెలియజేయడానికి వారిని జాగృతం చేయడానికి ఈ విభాగాలు ఏర్పాటయాయి.

మహిళలకు రక్షణ కల్పించడం స్వచ్ఛంద సేవా సంస్థలలో చురుకుదనాన్ని తీసుకు రావడం కూడా ఉద్దేశ్యంగా ఉంది.

యాత్రికోత్సవాల అంతర్రాష్ట్రమార్పిడిలు ఉండాలని ఆమె సూచించారు.

అలాంటి ఉత్సవాలవల్ల ఒక రాష్ట్రం టూరిస్టులు మరొక రాష్ట్రం రావడానికి వీలు కలుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌తో సహా యితర రాష్ట్రాలకు యాత్రికశాఖ విషయంలో సలహా సంప్రదింపులు సమకూరుస్తున్న హర్యానాను ఆమె అభినందించారు.

శ్రీ జ్యోతిబసు వ్యాఖ్య

కాంగ్రెసు (ఐ) విజయం దేశానికి దుశ్శకునం

డార్జిలింగ్, జూన్3: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు [ఐ] విజయం దేశానికి దుశ్శకునం అని పశ్చిమబెంగాలు ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నేడు వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షాలు ఏకం కావడంలో విఫలమవడం కాంగ్రెసు [ఐ]కి ఉపయోగించిందని ఆయన విలేఖర్లతో అన్నారు.

మే 31 న ప్రధాన మంత్రి ఢిల్లీలో అస్సాం సమస్యపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి హాజరు కాని పక్షాలను శ్రీ బసు విమర్శించారు.

శ్రీమతి గాంధికి బలకరం

సిక్కిం ముఖ్యమంత్రి వ్యాఖ్య

గాంగ్‌టక్, జూన్ 3 : మత శక్తులతో పోరాడి, "పేదలనుద్దరించే సాంఘిక ఆర్థిక కార్యక్రమాల నిర్వహణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శ్రీమతి గాంధికి బలమిస్తాయని సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ నర్‌బహాదూర్ భండారి నేడు అన్నారు.

క్రిందటి రాత్రి శ్రీ భండారి ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. నేడు విలేఖర్లతో మాట్లాడుతూ ఆయన, బలమైన కేంద్రం ఉండడం రాష్ట్రాలకు ప్రయోజనకరమని, సిక్కింవంటి చిన్న రాష్ట్రాలకు ఆమె నాయకత్వము, మార్గదర్శనము ఎంతో ఉపయోగిస్తుందని ఆయన అన్నారు.

కాగితం పరిశ్రమ అభివృద్ధికి భారత్-సోవియట్ సహకారం

న్యూఢిల్లీ, జూన్ 3 : కాగితపు గుజ్జు, కాగితం పరిశ్రమకు సంబంధించిన తొలి ఒప్పందంపై భారత్, సోవియట్ యూనియన్ నిన్న ఇక్కడ సంతకాలు చేశాయి.

ఈ రంగంలో పరిశోధన, అభివృద్ధికి సంబంధించి సమష్టి కృషి, సాంకేతిక పరిజ్ఞానం విషయంలో ద్వైపాక్షిక సహకారం ఈ ఒప్పందంలో ఉద్దేశించబడ్డాయి.

ఈ ఒప్పందంపై సంతకంచేసినసోవియట్ ప్రతినిధివర్గం కేంద్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ చరన్‌జిత్‌చన్నాతోను, కాగితం పరిశ్రమకు సంబంధించిన నిపుణులతోను చర్చలు జరిపింది.

ప్రభుత్వ రంగంలో నేపా కాగితం మిల్లును, ప్రైవేటు రంగంలోని ఇతర కాగితం మిల్లులను ఆధునికం చేయడానికి ఈ ఒప్పందం క్రింద భారత్‌కు సోవియట్ యూనియన్ సహాయ పడుతుంది.

—:o:—

దక్షిణ మధ్య రైల్వేలో అలారంగొలుసుల బాగోగుల బెడద

హైదరాబాద్, జూన్ 3 : దక్షిణ మధ్య రైల్వేలో మే నెలలో దుండగులు అలారం గొలుసులు లాగడం వల్ల హాల్ట్‌పైన్లను తొలగించడం వల్ల మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు సకాలంలో నడపలేకపోయాయని రైల్వే ప్రకటన తెలియజేస్తోంది. 1980 మే లో 2041 సందర్భంలో దుండగులు అలారం గొలుసు లాగడం, హాల్ట్‌పైన్లను తీసివేయడం జరిగిందని, దీనివల్ల మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు మొత్తం 226 గంటల 14 నిముషాలసేపు ఆగిపోయాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సికింద్రాబాద్, బొలారం విభాగంలో కొంతకాలంవల్ల రైల్వే సిగ్నలింగ్ పరికరాలను విచ్ఛిన్నం చేయడంవల్ల, పీటర్ గేజు శివారు రైళ్ళ రాకపోకలకు కూడా గత పది రోజులుగా ఇబ్బంది కలుగుతోంది.

అహ్మదాబాద్, జూన్3 : రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో తమ పార్టీ ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇవ్వగలదని గుజరాత్ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఇందూభాయ్ పటేల్ ప్రకటించారు.

మద్రాస్ మార్కెట్

మద్రాసు, జూన్ 3:

వేరుసెనగపప్పు	330—00
వేరుసెనగనూనె రెడి క్రం.	950—00
అమ్మకం పన్నుతోసహా వేరుసెనగ నూనె విల్లింగ్‌టన్ కిలో	10—20
పన్నుతో 16.5కి డబ్బా అమ్మకం	
పన్నుతో సహా	200—205
రిఫైండ్ వేరుసెనగనూనె	180—185
నువ్వులనూనె	950—00
ఆముదం క్రిం. పెద్దదాన	680—00
కొబ్బరి పప్పు	115—117
కొబ్బరి నూనె డబ్బా	230—00
పల్లారి ధర	17—50
నువ్వులనూనె	1175—00
ఎగ్ కూపర్	200—205
పల్లారి ధర 20 కి. బస్తా	14—00
వేరుసెనగనూనె నెక్కు	92—00
సంగడారి	540—545
పెద్దదాన కొడిగుడ్డు డజను	4—20
రాగ్ సిల్వర్	2475—00
లోకల్ సిల్వర్	2475—00
రిటైల్	25—25
బంగారం	1385—00
22 క్యారెట్ బంగారం	128—25

తుఫానులో సైన్య సహాయాల స్వరూపం గురించి సమీక్ష చర్చ

హైదరాబాదు, జూన్ 3: తుఫాను సమీక్ష పరిస్థితులలో పౌరసరఫరాకార్యాలు సైన్యాల నుండి ప్రత్యేకించి నౌకా, వాయు బలాల నుండి ఏ మాదిరి సహాయం కోరుకున్నారు అనే విషయాన్ని గురించడానికిగాను హైదరాబాద్‌లోని ఒక సైనిక కేంద్రంలో శనివారం నాడు సమీక్షా చర్చలు జరిగాయి.

సంక్షోభ సమయానికి ముందు చర్చలు, పౌరసరఫరాధికార్లు సాయుధ దళాల సరఫరా వ్యవహరణం, మనుజ తదుపరులను భ్రమంగా వినియోగించుకోవడం, బాధితుల ఇబ్బందులను తక్కువ చేయడం ఇత్యాది అంశాలన్నిటిపై చర్చలు జరిగాయి.

చర్చల్లో పౌరసరఫరా అధికార్లు సైన్యాధికార్లు పాల్గొన్నారు. పౌరసరఫరా అధికార్ల బృందానికి సహాయాలశాఖ కమిషనర్ శ్రీ చంద్రమౌళి నాయకత్వం వహించారు. కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు, ఎస్.పిలు, వైద్య, ఆరోగ్య, రవాణా, విద్యుత్, రైల్వే, వాతావరణ శాఖల అధికార్లు కూడా చర్చల్లో పాల్గొన్నారు.

బెంగుళూరు, జూన్ 3 : జనతాప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని శ్రీమతిగాంధి అన్న దానిని ఈ ఫలితాలు నిర్ధారించాయని కాంగ్రెసు[ఐ] పార్లమెంటరీ పార్టీ కోశాధికారి శ్రీ ఎస్. ఎం. ఖాన్ నిన్న ఒక ప్రకటనలో అన్నారు.

ప. జాబ్ ఫలితాల కంప్యూటర్ విశ్లేషణ

కాంగ్రెసు (ఐ) కి లోక్‌సభ ఎన్నికల్లోకన్నా తక్కువ వోట్లు

బొంబాయి, జూన్ 3 : లోక్‌సభ ఎన్నికల్లో కన్న ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు [ఐ] కి పంజాబులో తక్కువ ఫలితాలు వచ్చాయని కంప్యూటర్ విశ్లేషణలో వెల్లడయింది. 5 నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెసు [ఐ] కి 52 శాతం వోట్లు రాగా ఈ ఎన్నికల్లో 44.9 శాతం వోట్లు మాత్రమే వచ్చాయి.

అయితే గత 13 ఏండ్లుగా పంజాబులో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి లభిస్తున్న ఫలితాలకన్నా ఈసారి కాంగ్రెసు [ఐ] కి ఎక్కువ బాగా ఫలితాలు వచ్చాయని అందు వెల్లడయింది.

జనవరి ఎన్నికల్లో కాంగ్రెసు [ఐ] జనతా అకాలి కూటమికి వ్యతిరేకంగా పోటీ చేసింది. ఇప్పుడు వామపక్షాలు అకాలి దల్‌తో పొత్తు కుదరడంలో కాంగ్రెసు [ఐ]కి 7.5 శాతం వోట్లు తగ్గాయి.

రాష్ట్రంలో మూడవవంతు నియోజక వర్గాల్లో పోటీ చాలా గట్టిగా ఉంది. ఎవరు గెల్చినా 5 శాతం వోట్ల ఆధిక్యతతో మాత్రమే గెలిచారు. కొన్నిచోట్ల వంరీ గట్టిగా ఉంది. భాఘాపురాణాలో అకాలిదల్ కేవలం 123 వోట్ల ఆధిక్యతతో గెల్చింది. గరి వాలాలో కాంగ్రెసు [ఐ] 126 వోట్ల ఆధిక్యతతో గెల్చింది. మూడేండ్ల క్రితం 25 నియోజక వర్గాలలో పంచి ఫలితాలు సాధించిన జనతా నాల్గుగా చీలిపోయి ఈసారి చాలా తక్కువ ఫలితం సాధించింది.

జనతానుండి చీలిన భారతీయ జనతాకు ఒకస్థానం రాగా, చరన్‌వర్గంకు ఏమీరాలేదు. వారి సంయుక్త శక్తి నగానికి తగ్గిపోయింది.

జనసంఘంవారు ఎక్కువగా ఉన్న భారతీయ జనతా పార్టీ ఈసారి కొంచెం ఎక్కువ ఫలితాలను సాధించింది. 1972 ఎన్నికల్లో జనసంఘానికి 4.97 శాతం వోట్లు మాత్రమే రాగా ఈసారి భారతీయ జనతాకు 6.05 శాతం వోట్లు లభించాయి.

ఉత్పత్తిదార్ల సంఘం విజ్ఞప్తి

కేంద్ర బడ్జెటులో పెట్టుబళ్లకు ప్రాముఖ్యం

మద్రాసు, జూన్ 3 : అధికోత్పత్తి సాధనకు, అధిక ఉపాధి కల్పనకుగాను రానున్న కేంద్ర బడ్జెటులో పెట్టుబళ్లకు ప్రాముఖ్యమిస్తూ రూపొందించవలసిందిగా కేంద్ర ఆర్థిక మంత్రిని అఖిల భారత ఉత్పత్తిదార్ల సంస్థ ఒక విజ్ఞాపనపత్రంలో కోరింది.

విజ్ఞాపన పత్రాన్ని పత్రికలకు సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. వి. శ్రీనివాసన్ నేడు విడుదల చేశారు.

పెట్టుబళ్ల విషయంలో వ్యతిరేకాత్మక ధోరణి అవలంబిస్తే దానివల్ల మాంద్యం ఏర్పడి, జాతీయ ఆర్థిక వ్యవస్థే దెబ్బ తింటుందనివారు అందులో పేర్కొన్నారు.

ఉన్న ఉత్పాదన శక్తి పూర్తిగా వినియోగించడం తక్షణావసరమే అయినా సిమెంటు ఉక్కువంటి పరిశ్రమల నిర్మాణ వ్యవధి కాలం ఎక్కువ అని వాని విషయంలో పెట్టుబళ్లను అవశ్యం చేయారాదని ఆ పత్రంలో తెలియజేయబడింది.

ఆదాయం పన్ను చట్టంలో కొన్ని సవరణలు ఆ పత్రంలో సూచించబడ్డాయి.

ఎక్సైజు సుంకాలభారం ఎక్కువగా ఉందని, లఘు పరిశ్రమల అభివృద్ధికి ఆదిదెబ్బతీస్తాయని వాటిని తగ్గించాలని ఆ పత్రంలో కోరారు.

ఆటోగ్రాఫ్‌ల నిధి

లండన్, జూన్ 3 : ఆటోగ్రాఫ్‌లు సంపాదించడం చాలా మందికి ఒక సరదా. వాటిని జాగ్రత్తగా దాచి, ఇతరులకు గర్వంగా చూపించి సొంతపెడడం కూడా వారి సరదా.

అలాంటి సరదా ఒక బ్రిటిష్ కుర్రవాడికి ఉండేది. అతని పదమూడవ ఏట అతనికి సరదా ఆరంభమయింది. అతను సేకరించిన ఆటోగ్రాఫ్‌ల వేలం విన్న ఇక్కడ ప్రారంభమైంది. వేలం పూర్తి కావడానికి మూడు రోజులు పడుతుందని, అధ్యాయాలు వేల పౌండ్ల ఆదాయం వస్తుందని అనుకుంటున్నారు.

బ్రిటిష్ కర్నల్ ఆర్.ఇ.డి. రాలిస్ తన పదమూడవ ఏట ఈ ఆటోగ్రాఫ్‌ల సేకరణ ప్రారంభించాడు. ఇటీవల చనిపోయేవరకు సేకరిస్తూనే వున్నారు.

ఈ ఆటోగ్రాఫ్‌ల విశ్లేషణలో ఏమి వున్నాయి ? ఏడవ హెన్రీనుంచి, రెండవ ఎలిజబెత్‌వరకు బ్రిటిష్‌రాజులు, రాణుల సంతకాలు గల ఉత్తరాలు, పత్రాలు వున్నాయి. ప్రతి బ్రిటిష్ ప్రధాని, అమెరికా అధ్యక్షుల్లో అధిక సంఖ్యాకుల సంతకాలుగల ఉత్తరాలు, పత్రాలు కూడా వున్నాయి.

ఈ విశ్లేషణలో మొత్తం పదవ్వేల ఆటోగ్రాఫ్ ఉత్తరాలు, చారిత్రక పత్రాలు, వెల్లింగ్టన్ ప్రభువు డ్యూక్ నుంచి చార్లీ చాప్లిన్, రుడాల్ఫ్ వేంటినో వరకు ప్రపంచ ప్రసిద్ధుల సంతకాలు గల ఛాయా చిత్రాలు ఉన్నాయి.

చిన్నయ విద్యాలయము అండ్
ROSEMOHAN CONVENT
B.14. శ్రీనివాసనగర్ కాలనీ, గుంటూరు-6.
వర్షారంభంనుండి 10వ తరగతివరకు, మెట్రిక్యులేషన్ & ఇంటర్మీడియట్ అడ్మిషనులు సోమవారము 9 జూన్ నుండి
(సీట్లు పరిమితం, హాస్టలువసతి, రిజి సౌకర్యము కలదు)
నిర్వహణ: ఎలపర్తి రోశయ్య. ఎం.ఏ.,
రోజిల్డ్ ప్రిన్సిపాల్, జె.కె.సి. కాలేజి.
ప్రిన్సిపాల్: వై. చిన్నయసూరి, ఎం.ఏ., బి.ఎస్.సి.
సమర్థులైన ఉపాధ్యాయులు కావలెను.

జెర్మైన్ కుటీర్
బట్టలకు మతకలు పడవు.
తామర గజ్జి తీటు

ముగ్గురు అదృష్టవంతులు!
గూ. రెండులక్షలు రూ.1లక్షా25వేలు రూ.లక్షరూపాయలు
విజేత: సుంకబిల్లి వెంకటరమణారావు, కృష్ణాజిల్లా
విజేత: శ్రీమతి. వసంత శ్రీనివాసన్, D.NO.1-2-31, గగన్ మహల్ రోడ్, హైదరాబాద్
విజేత: శ్రీ డి. సుబ్రహ్మణ్యం, C.I.Z.P.S. స్కూల్, వేమూలవాడ, కరీంనగర్ జిల్లా.
పై ముగ్గురు పాదుపు అనే రాచబాటలో పయనించి, "గోదావరి సేవింగ్ సిండికేట్" పాదుపు పథకాలలో చేరి కేవలం రూ.100/ల నుంచి రూ.200/-ల వరకు మాత్రమే చెల్లించి తిరిగి వారి పాదుపు మొత్తాన్ని తీసుకుంటూ పై బహుమతులు గెల్చుకున్నారు
మీరు కూడా అదృష్టవంతులు కండి
రూ.25/-లు మాత్రమే చెల్లించి మీ పాదుపు ఖాతాను ప్రారంభించండి.
(ఇందులో మీరు గెలుకోడానికి లక్షలాది రూపాయల బహుమతులు రూ. 2,50,000/-లనుండిగలవు)
మీకు కలిగే లాభాలు
1. లక్షలాది రూపాయల బహుమతులు.
2. మీరు గెల్చుకున్న...గెల్చుకోకపోయినా మీ పాదుపు మొత్తం, యింకా కొంత బోనస్ కూడా మీకు ముడుతుంది. అందుకు జ్యాంకు గ్యారంటీ వుంది.
3. మీ డబ్బు మీకు తిరిగి యిచ్చేటప్పుడు ఎటువంటి మినహాయింపులు వుండవు (అనగా సర్వీసు చార్జీలు లేవు)
4. మీరు పాదుపు చేసుకొనటం ప్రారంభించిన బదుపు, మధ్యలో మీరు విరమించుకున్నప్పటికీ అందువలన మీరు నష్టపోరు. మీ సొమ్ము మీకు భద్రంగా తిరిగి యిచ్చివేయబడుతూంటుంది.
5. మీకు మరిన్ని ఊహించని బహుమతులు కూడా
ఆంధ్రప్రదేశ్ అంతటా మా శాఖలు...ఏజెంట్లు వున్నారు
శాఖలు:- ● సుల్తాన్ బజార్, విలకరణం నల్లిముత్తులక్లోత్ షాపు ఎదురుగా, హైదరాబాద్-500001 ఫోన్:46172 ● గాంధీనగర్, ఎస్బిహెచ్ సెంటర్, విజయవాడ-520003. ఫోన్:62248. ● పాదుర్తి బిల్డింగ్స్ ఆర్.అగ్రహారం, గుంటూరు-522003 ఫోన్ 24166. ● 13/40, సెవ్రాలోడ్, కడప్పల్. ● ఎల్లమ్మగుట్ట, నిజామాబాద్, ఫోన్:1526 ● బస్టాండు వద్ద, నిర్మల ● సుభాష్‌రోడ్, కామారెడ్డి ● సాబ్జిరోడ్, కరీంనగర్. ● H.NO.1-3-103/4, మెయిన్ రోడ్, బన్సువాడ. ● జనరల్ పోస్ట్ ఆఫీస్ వద్ద, రామ్ బజార్, జగిత్యాల ● 14-77/A, D.C.M.S రోడ్, అనంతపురం-515001. ● 2/6/93-5, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ రోడ్, మెహబూబ్‌నగర్. ● 5/325, మేడపైన, ట్రంక్ రోడ్, కడప. ● 10-3-105/C మేడపైన, శేషాద్రినగర్ వీధి, చిత్తూరు-517001. ● D.NO.3/156, భరత్‌మల్ వీధి నంద్యాల. ● కస్బా బజార్, ఖమ్మం. ● ఇందిరా క్లాత్ స్టోర్స్ మేడపైన, సూర్యాపేట. ● శ్రీ బి.బి.రావు, ఉదయాశ్ ఆర్కే, ఏలూరు. ● బ్రహ్మరావు బిల్డింగ్స్, గుంటూరు. ● దుర్గా మహల్ ఎదుట, మచిలీపట్నం. ● స్టేషన్ రోడ్, కాత్రాగూడెం. ● మహాత్మా గాంధీ రోడ్, విజయనగరం. ● 7-10, గవర్నమెంట్ సెంట్రల్ జి ఎదుటగా, మెయిన్ రోడ్, సంగారెడ్డి-502001 ● కె.మురళీధరరావు, మునిసిపల్ ఆఫీస్ సెంటర్, రేపల్లె-522265.
కాత్రగా ఏజెన్సీ కావాలనుకొనేవారు పై మా శాఖలను గాని లేదా సమీపంలో మీరు నివసించే ప్రాంతపు శాఖను గాని సంప్రదించి మీరు ఏజెంటుగా చేరుటకు లేదా ఏజెంట్‌గా మారి చేయుటకు సహకరించగలరు.
గోదావరి సేవింగ్ సిండికేట్
ప్రధాన కార్యాలయము రాజమండ్రి-533101. ఫోన్:3383.
sound/G.S.S
Bach.

సింగర్
మీకు అందజేస్తోంది
3బ్రహ్మాండమైన సదుపాయాలు
ఇప్పుడే సింగర్ వారి మెరిట్ సూయింగ్ మెషీన్ కొనండి. ఆకర్షణీయమైన ఈ లాభాలను అందుకోండి:
రూ. 65 ముందు తక్కువ చెల్లించే వీలు
ఇప్పుడు రూ. 65 మాత్రమే చెల్లించండి (పన్నులు అదనం) మిగిలినది నులభ వాయిదాలల్లో.
వడ్డీ లేదు
మొత్తం అంతా కలిపి 120 రోజులలో చెల్లించి వస్తే.
ఉచితం
ఉచిత కానుక
మీరు నగదు చెల్లించికొన్న ప్రతి మెషీనుతోపాటు ఒక ఎయిర్ బ్యాగ్ ఉచితంగా లభిస్తుంది.
ఈ సదుపాయం కొద్ది కాలానికే పరిమితం.
మీకు దగ్గరలోగల సింగర్ షాపునిగాని, అధీకృత డీలర్నిగాని వెంటనే సంప్రదించండి
సింగర్ వారి మెరిట్* సూయింగ్ మెషీన్
కొనడానికి ఇంతకన్న మించిన తరుణం లేదు.
*సింగర్ కంపెనీ ట్రేడ్‌మార్క్.
CHAITRA-SM-388 TEL
* సింగర్ షాప్స్ : ఏలూరు రోడ్, విజయవాడ, 4/201 సి, మెయిన్‌రోడ్, రాజమండ్రి.
సింగర్ అధీకృత డీలర్లు: కేదారిపేట్ లో వరాజనప్స్, మెయిన్ రోడ్, కాకినాడ, * లావణ్య, సినిమాహాలురోడ్, అమలాపురం, * ఎస్.శ్యామారావు, బస్టాండ్ రోడ్, అనంతపురం, * సింగరేణి హౌస్ కంపర్ట్స్, పెద్ద బజారు, కొత్తగూడెం, * జయశ్రీ ఆటోమోబైల్స్, జి.ఎస్.టి రోడ్, ఏలూరు. * మహాబూబియా ఎంటర్‌ప్రైజెస్, సాల్‌వెల్ రోడ్, కడప, * సి. వి. ఎంటర్‌ప్రైజెస్, నంద్యాల. * స్టీల్ క్రాఫ్ట్స్, పార్క్ రోడ్, కర్నూలు, * కస్తూరి ఎంటర్‌ప్రైజెస్, అరబిందనగర్, ట్రంక్ రోడ్, నెల్లూరు, * రమేష్ ఏజన్సీస్ పండిట్ నెహ్రూ రోడ్, ఆదోని, * ఖుష్ ఆటో మోబైల్స్, 66 వెస్ట్ స్ట్రీట్ తిరుపతి. * ఇతి ర్యార్ స్టోర్స్, గాంధీరోడ్ ఆదిలాబాద్, * ప్రమియర్ ఆటోసర్వీస్, గవర్నరుపేట, విజయవాడ, * ప్యూ సేవ్ సెంటర్, పత్తివారి స్ట్రీట్, ఒంగోలు. కె. వి. సుబ్బయ్య & బ్రదర్స్, అమరావతి—515281.

గంటల పంచాంగం

శ్రీ రౌద్రనామ సం. అధిక జ్యైష్ఠ శుక్ల షష్ఠి: 1980వ సం. జూన్ 4 బుధవారం బుధ: బ. షష్ఠి: రా. 11.07, శ్రవణ ఉ. 6.52, వర్జ్యం వ. 10.44 మొదలు 12.17 వరకు.

1980వ సం. జూన్ 5 గురువారం గురు. బ. సప్తమి: రా. 9.22 ధనిష్ఠ: ఉ. 6.05, శత తె. 5.01, వర్జ్యం: వ. 12.58 మొదలు 2.30 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు

1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వెరవర యప్రియమునైన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునిరి
పరాయణము పరమధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ రౌద్రనామ సం. అధిక జ్యైష్ఠ బ. షష్ఠి: బుధవారం

అస్సాం సమస్య: ప్రతిపక్షాల వైఖరి

మరొక సారి అన్ని జాతీయ రాజకీయ పక్షాలనీ సమావేశపరచి అస్సాం సమస్యని గురించి చర్చలు జరిపించటానికి ప్రధాన మంత్రి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. భారతీయ జనతాపార్టీ, జనతాపార్టీ, లోక్‌దళాలు ఇంతకు ముందు జరిగిన సమావేశాలకి వెళ్లలేదు ఈ సారి ఏమి చేస్తారో తెలియదు ఇంతలో అస్సాం ఉద్యమకారులు ఒక కొత్త రకం ఎత్తుని వాడుతున్నారని వార్తలు తెలుస్తున్నాయి తమ ఉద్యమం ప్రశాంతంగా కొనసాగుతోందని చెప్పుకోవటానికి ఇటువంటి విజ్ఞప్తుల ఫలితం ఎలాగ ఉంటుందో చెప్పటం కష్టం కాని సైన్యాలు ప్రత్యర్థుల ప్రచారానికి గురి కావటం మంచిది కాదని ఉన్నతాధికారులు అనుకుంటున్నారు సరిహద్దు రాష్ట్రమయిన అస్సాంలో విదేశాల వారు, వారి ప్రతినిధులు ఎందరో కలుగచేసుకొనటంలో ఆశ్చర్యం లేదు బంగ్లాదేశ్, పాకిస్తాన్, చీనా, ఇవేకాక ఇతర దేశాల గూఢచారి సంస్థలు భారతదేశం యొక్క ఈశాన్య ప్రాంతంలోని కలోల పరిస్థితుల పట్ల ఆసక్తి చూపించటం సహజం అస్సాం. బెంగాలు ఘర్షణ ఏర్పడటంచేత పశ్చిమ బెంగాలుకి చెందిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వారి వైఖరి ఒక స్పష్టమయిన ధోరణిని ప్రదర్శిస్తోంది తక్కిన ప్రతిపక్షాల వారికి కాంగ్రెసు (ఇందిర తోడు పడడు కాబట్టి వారు ఉద్యమకారుల పక్షాన మాట్లాడుతున్నారని అనవచ్చు శాసన సభల ఎన్నికలలో ఘనవిజయం సాధించిన శ్రీమతి గాంధి ఇంతకాలం ప్రదర్శించిన వైఖరిని మార్చుకున్నా ఆశ్చర్యం పడనక్కరలేదు ఆమె సంపాదించుకున్న కొత్త బలాన్ని గుర్తించి ప్రతిపక్షాల వారు చర్చలలో పాల్గొనటం అన్ని విధాలుగానూ మంచిది జాతీయ రాజకీయ పక్షాలు గా ప్రతిపక్షాలు అస్సాం సమస్య పరిష్కారం కోసం కృషి చెయ్యటం సముచితంగా ఉంటుంది పంతానికి పోయి చేసే బహిష్కరణ వలన వచ్చే ప్రయోజనమూ ఏమీ ఉండదు.

అస్సాం ఆందోళన

23 మంది నాయకుల విడుదల

గౌహతి, జూన్ 3 : అస్సాంలో సలహా మండలివారు సమీక్షించిన 42 కేసులలోను 23 మంది ఆందోళన నాయకులను విడుదల చేశారు.

అస్సాం పి. డి. అర్డినెన్సు క్రింద 96 మంది అరెస్టు అయినారని గవర్నర్ సలహాదారుడు శ్రీ కె. రామమూర్తి చెప్పారు.

శ్రీ ప్రఫుల్ల కుమార్ మహంతా, ప్రభృతులు తొమ్మిదిమంది ఇంకా అరెస్టు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు.

పూర్వదేశీయ లోక్ పరిషత్ అధ్యక్షుడు శ్రీ నిజంత్‌బోరా, విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ బ్రగు పూఖాన్ మరి 17 మంది నిర్బంధాన్ని సలహా మండలి ధృవీకరించింది.

కామరూప్ జిల్లా మేజిస్ట్రేట్ 144 వ సెక్షన్‌ను విధించారు.

బంగ్లా దేశీయులు జరుపుతున్నట్టుగా చెప్పబడేదాడులను ఎదుర్కొనడానికి అస్సామీయులందరు కులమత భేదాలను విడనాడి కలసికట్టుగా ఉండవలసిందిగా అస్సాం గణ సంగ్రామ పరిషత్ విజ్ఞప్తి చేసింది.

అస్సాంలోని పైనాపిల్స్‌కు ఏలాంటి ముప్పులేదని వారు పేర్కొన్నారు.

ఇంఫాల్‌లో మామూలు పరిస్థితి

ఇంఫాల్‌లో మామూలు పరిస్థితి ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. కార్యాలయాలు, బ్యాంకులు పని చేశాయి. బజారులలో దుకాణాలు తెరవారు. జనరద్దీ ఉంది.

విదేశీయులు ఖాళీ చేయాలని వేయిమంది విద్యార్థులు వూరేగింపులు జరిపారు. సైన్యాన్ని ఉపసంహరించాలని కోరారు.

అజ్ఞాతులు ఇంతవరకు 75 మందిని చంపారని అధికారవర్గాలవారు పేర్కొన్నారు. 55 రైఫిల్స్ ఎత్తుకుపోయారు.

వాటిలో 16 దొరకాయి.

—:o:—

'సినిమాలలో నటించను' ఎం. జి ఆర్. ప్రకటన

మద్రాసు, జూన్ 3 : సినిమాలలోనటించే ఉద్దేశాన్ని విరమించుకొన్నట్లు ఎ.ఐ. డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం.జి.రామచంద్రన్ ప్రకటించారు. తీరిక వుండక పోవడమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

తాను హీరోగా తీయదలచిన "ఇదే నమాధానం" చిత్రాన్ని ఇతర నటీనటులతో నిర్మించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాజ్యాంగము - పార్లమెంట్

ఇటీవల భారత సుప్రీంకోర్టు రాజ్యాంగానికి సవరణ చేయటానికి పార్లమెంట్ ఎటువంటి పరిమితులు లేని అధికారాలను ప్రసాదించిన 1946 రాజ్యాంగ సవరణ [42] చట్టం 55వ సెక్షన్‌పని కొట్టివేసింది. "ఈ సెక్షన్ 368 అధికరణంలో (పార్లమెంట్‌కు గల సవరణాధికారం) ఉన్న సెక్షన్ 4, 5 లను చేర్చింది. ఈ సెక్షన్ పార్లమెంట్‌కు గల రాజ్యాంగ సవరణాధికారానికి అతీతమైనది. చెల్లదు. ఎందుకంటే రాజ్యాంగాన్ని సవరించటానికి పార్లమెంట్‌కు గల అధికారాలపై ఉన్న పరిమితులన్నింటినీ ఇది తొలగించివేసింది. రాజ్యాంగం యొక్క మౌలిక వ్యవస్థను లేదా మౌలిక లక్ష్యాలను ధ్వంసంచేయటానికి దారితీయగల విధంగా సవరించే అధికారాన్ని పార్లమెంట్‌కు ప్రసాదిస్తున్నది." అని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

దీనితోపాటు 42వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 45వ సెక్షన్‌ను కూడా కోర్టు కొట్టివేసింది. ఈ సెక్షన్ 31—సి అధికరణాన్ని సవరించింది ఇది ప్రాథమిక హక్కులపై [ప్రభుత్వ ఆదేశ సూత్రాలకు అధికృత నిచ్చింది.

సుప్రీంకోర్టు నిర్ణయం రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు సంపూర్ణంగా. నిరవధికంగా ఉండాలా అక్కర లేదా అనే గత కాలపు వివాదాన్ని మళ్లీ తిరగతోడింది. నిజానికి ఈ వివాదం కేవలం ప్రాథమిక హక్కులు, నిర్దేశిత నియమాల మధ్యనే ఏర్పడినదికాదు. హక్కులను పరిమితం చేయటం సాంఘిక ప్రయోజనాలు. ఆర్థిక సమానత్వంపేరిట పార్లమెంట్ సర్వాధికారాలను సంతరించుకోటానికి జరుగుతున్న ప్రయత్నాలకు సుప్రీంకోర్టు నిర్ణయం ఆశానిపాతమైనది.

గోలక్‌నాథ్ వివాదము

1967లో గోలక్‌నాథ్ వివాదంలో "పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని పూర్తిగా సవరించే అధికారంలేదు" అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రాథమికహక్కులను పరిమితం చేసే అధికారం పార్లమెంట్‌కు లేదని న్యాయస్థానం తీర్పిచ్చింది. రాజ్యాంగం ఉన్నతమైన శాసనమని, దానిని సవరించే అధికారం పార్లమెంట్‌కు పరిమితంగానే ఉన్నదని కోర్టు పేర్కొన్నది.

గోలక్‌నాథ్ వివాదంపై సుప్రీం కోర్టు నిర్ణయం అనేక వివాదాలకు దారి తీసింది. పార్లమెంట్‌కు అధికృతి ఉండాలా, లేదా పార్లమెంట్ అధికారాలు న్యాయస్థానాల నిర్ణయానికు కట్టుబడిఉండాలా అన్నది ఒక తీవ్ర వివాదాస్పదమైన అంశంగా పరిణమించింది. పార్లమెంట్‌కు పార్లమెంటరి ప్రజాస్వామ్యంలో సర్వాధికారాలు ఉండాలనేవారు, ఈ క్రింది వాదాలను ప్రతిపాదిస్తారు :

(1) పార్లమెంటరీ ప్రజాస్వామంలో పార్లమెంట్‌కు కార్యనిర్వాహక వర్గము, న్యాయశాఖ, రాజ్యాంగాలపై అధికృత ఉండాలి. దీనికి వారు సర్వసాధారణంగా బ్రిటిష్ పార్లమెంట్‌ను ఉదాహరణగా పేర్కొంటారు.

(2) వయోజన వోటుహక్కు ప్రతి పదికొన్నై ప్రత్యక్షంగా ఎన్నికయిన ప్రజా ప్రతినిధులలో కూడిన పార్లమెంట్ జన బాహుళ్య ప్రజాభిప్రాయానికి ప్రతినిధ్యం వహిస్తుంది. కాబట్టి పార్లమెంట్‌కు కేవలం మౌలిక వ్యవస్థను మాత్రమే సూచించే రాజ్యాంగాన్ని కాలానుగుణంగా, ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా మార్చటానికి అధికారాలు ఉండాలి.

[3] ప్రజల ప్రతినిధిగా ఆర్థిక సాంఘిక రంగాలలో సత్వరమైన మార్పులు తీసుకు రావటానికి తగిన విధంగా రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు నిర్బంధంగా, బేషరతుగా ఉండాలి.

పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం పరిమితమైనది అని వాదించేవారు ఈ కారణాలను పేర్కొంటారు:

[1] లిఖిత రూపంలో ఉన్న భారతి రాజ్యాంగం పార్లమెంట్ అధికారాలను స్పష్టంగా సూచిస్తున్నది. వాటిని అధిగమించటానికి పార్లమెంట్ ప్రయత్నించరాదు. రాజ్యాంగం సృష్టించిన సంస్థే పార్లమెంట్‌గాని, పార్లమెంట్ రాజ్యానికి కర్తకాదు అందువల్ల మౌలిక శాసనమైన రాజ్యాంగాన్ని బేషరతుగా మార్పులు చేసే అధికారం పార్లమెంట్‌కు లేదు.

[2] మన రాజ్యాంగ సమాఖ్య వ్యవస్థను సూచించింది ప్రభుత్వాధికారాలు కేంద్ర రాష్ట్రాల నడ్డ విభజితమైనాయి. అందువల్ల పార్లమెంట్ అధికారాలు పరిమితమవుతాయి.

[3] 368 అధికరణం రాజ్యాంగంలో మార్పులు చేయటానికి ప్రక్రియను సాధనాన్ని మాత్రమే సూచించింది. కాని పార్లమెంట్‌కు సంపూర్ణాధికారాలను కల్పించలేదు.

ఒక వేళ 368అధికరణం సంపూర్ణ సవరణాధికారాలను పార్లమెంట్‌కు కల్పించినట్లైతే అది కేవలం రాజ్యాంగం తన విధ్యంసాన్ని తానే సూచించుకొన్నట్లే అని ప్రముఖ రాజ్యాంగ న్యాయవాది శ్రీ ఎన్. ఎ. పాల్కీవాలా అభిప్రాయము.

24 వ సవరణ చట్టము

గోలక్‌నాథ్ తీర్పులో ఏర్పడిన వ్యతిరేకతను ప్రతిష్ఠంభనను తొలగించటానికి 1971లో పార్లమెంట్ 24వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టము ప్రాథమిక హక్కులలో మరియు రాజ్యాంగంలోని ఏ విభాగాన్నయినా, ఏ అధికరణాన్నైనా మార్పు చేసే అధికారం పార్లమెంట్‌కు కల్పించింది.25వ రాజ్యాంగ సవరణ చట్టం ఆస్తి హక్కుపై కొన్ని పరిమితులను విధించింది. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రైవేట్ ఆస్తికి నిర్ణయించిన[పార్లమెంట్] పరిహారం పై న్యాయస్థానాలకు విచారణ జరిపే అధికారాన్ని తొలగించింది. అంతేగాక ప్రాథమిక హక్కులపై ఆదేశ సూత్రాల ఆధిక్యతను పునరుద్ఘాటించింది.

కేశవానంద భారతి వివాదము

24, 25 మరియు 29వ రాజ్యాంగ సవరణ చట్టాల సార్థకతను ప్రశ్నించే వివాదం 1973లో సుప్రీం కోర్టుకు వచ్చింది. దీనిపై తీర్పిస్తూ పార్లమెంట్‌కు రాజ్యాంగంలో మార్పులు చేయడానికి అధికారం ఉన్నది కాని రాజ్యాంగ మౌలిక వ్యవస్థను కాని మూల సూత్రాలనుగాని మార్పు చేసే అధికారం [పార్లమెంట్‌కు] లేదు అని సుప్రీం కోర్టు ప్రకటించింది.

ప్రాథమిక హక్కులను తొలగించటానికి లేదా రాజ్యాంగంయొక్క మౌలిక స్వరూపాన్ని, స్వభావాన్ని మార్చి చేసే అధికారాన్ని పార్లమెంట్‌కు 368 వ అధికరణం ఇవ్వలేదని కేశవానంద భారతి వివాదంలో సుప్రీం కోర్టు తీర్పిచ్చింది కేశవానంద భారతి వివాదం ప్రాథమిక హక్కుల వివాదంగా భారత రాజ్యాంగ చరిత్రలో సువిదితంగా నిలిచిపోయింది

42వ రాజ్యాంగ సవరణ చట్టము

1976 లో అంతరంగిక అత్యవసర పరిస్థితి పరాకాష్ఠయిలోఉన్న కాలములో పార్లమెంట్ 42 వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం ప్రధానధ్యేయం [న్యాయస్థానాల అధికారాలను, కత్తిరించి పార్లమెంట్ ఆధిక్యతను సుస్థిరం చేయటం.

పార్లమెంట్ ఆమోదించిన రాజ్యాంగ సవరణ చట్టాలను విచారించే అధికారం హైకోర్టులు, సుప్రీం కోర్టుల పరిధి నుంచి 42వ సవరణచట్టం తొలగించింది.

యథాతథస్థితి

1977 జనతా ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడిన తరువాత "పట్టాలు తప్పిన ప్రజాస్వామ్యాన్ని" పునరుద్ధరించే ప్రయత్నంలో ఒక భాగంగా రాజ్యాంగ సవరణలను పార్లమెంట్ పూనుకొన్నది.

1978 లో పార్లమెంట్ 44 వ రాజ్యాంగ సవరణచట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం న్యాయస్థానాలకు పార్లమెంట్ ఆమోదించిన చట్టాలకు (రాజ్యాంగ సవరణ చట్టంతో సహా] పరిశీలించే అధికారాన్ని పునరుద్ధరించింది.

పార్లమెంటు ఆధిక్యత వాంఛనీయం కాదు

ప్రాథమిక హక్కులు ముఖ్యమా లేదా ఆదేశ సూత్రాలకు ప్రాముఖ్యం ఇవ్వాలా అనేది అంత ముఖ్యమైన చర్చనీయాంశం కాదు. ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధికి ప్రతిబంధకంగా ప్రాథమిక హక్కులు ఉన్నాయన్న నెపంతో ఆదేశిక సూత్రాల పేరుతో పార్లమెంట్‌కు సర్వాధికారాలను కట్టబెట్టే ప్రయత్నాలు సమాదాలో కూడుకున్నవి.

నిరక్ష రాశ్యత, ఆర్థిక అసమానతలు, రాజకీయ సమస్యల పట్ల సాధారణ ప్రజల ఉదాసీనత మొదలైనవి అధికంగా ఉన్న మన దేశంలో పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సంస్కరించడం సవరణ చేసే అధికారం కట్టబెట్టడం వాంఛనీయం కాదు. 1975లో ఆంతరంగిక అత్యవసర పరిస్థితి ఈ పార్లమెంట్ విశ్వాసంగా ఆమోదించిందన్న విషయాన్ని మనం మరచిపోరాదు. ప్రాథమిక హక్కులను పరిమితం చేసి, స్వేచ్ఛలను అపహరించి, దమన నీతిని ప్రోత్సహించిన ప్రభుత్వాన్ని ఈ పార్లమెంట్ నిస్సహాయంగా సమర్థించింది.

వ్యక్తి పూజ ప్రబలంగా ఉన్న మన దేశంలో ఆర్థిక, సాంఘిక రంగాలలో సత్వరాభివృద్ధి నెపంతో పార్లమెంట్‌కు సర్వాధికారులను, కల్పించడం కొరివితో తలగోక్కున్నట్లు అవుతుంది.

—వి. కృష్ణారావు.

వార్తాకదంబం

కోరుకొల్లు గ్రామంలో ఎలుకల నిర్మూలన వారోత్సవం

భీమవరం, జూన్ 3 : విస్సాకోడేరు పంచాయితీ పరిధికి చెందిన కోరుకొల్లు గ్రామంలో రాష్ట్ర ధాన్య రక్షణ ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహింపబడు "జాతీయ ఎలుకల నిర్మూలన వారోత్సవాని"కి పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ బి. దానం ప్రారంభోత్సవం చేశారు.

ఎలుకలను సమూలంగా నిర్మూలించి గతిలిన్నపుడే, మనం సాధించిన ఆహార ధాన్యాల అధికోత్పత్తి ఫలితాలు మనం ఆశించిన మేరకు పొందగలగడమే కాకుండా, ఇతర దేశాల ఆహార అవసరాలను మనం తీర్చగలుగుతామని శ్రీ దానం అన్నారు.

సభకు, అధ్యక్షతి వహించిన వ్యవసాయ శాఖ సీనియర్ జాయింట్ డైరెక్టర్ శ్రీ వి. నరసింహస్వామి మాట్లాడుతూ మేనెలలో ఎలుకలకు కావలసిన ఆహారం లభ్యం కాకపోవడం వల్ల, వాటి సంఖ్యతక్కువగా వుండునని, కావున అట్టి సమయంలో ఎలుకలను నిర్మూలించడం సాధ్యం అని అన్నారు.

ధాన్య రక్షణ ఉద్యమం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎ. యస్. సుందరరాజన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం ఆహార ధాన్యాల ఉత్పత్తి రెట్టింపు అయినట్లు పేర్కొని, వాటిని ఎలుకల బారినుండి రక్షించడానికి ఆచరించదగు ఆధునిక పద్ధతుల గురించి రైతులలో విశేష ప్రచారం లభించ చేయడంకోసం కేంద్ర ధాన్య రక్షణ ఉద్యమం క్రింద విస్తృత కృషి సల్పుతూన్నట్లు చెప్పారు.

రాష్ట్రమంతటికీ విస్సాకోడేరు పంచాయితీ పరిధిలోనే 25 శాతం సబ్సిడీపై లోహపు గాదుల సరఫరా జరుగుతున్నట్లు బి. డి. ఓ. శ్రీ యం. పి. గోవిందయ్య తెలియచేశారు.

శ్రీ మంతెన వెంకట ప్రహ్లాదరాజు మాట్లాడుతూ, జాతీయ కార్యక్రమమైన ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని రైతులందరూ ఐక్యంగా విజయవంతం చేయాలని అన్నారు.

శ్రీ యస్. అంజనేయులు, కలెక్టర్ గారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తూ, హరిజనవాడకు విద్యుచ్ఛక్తి, మంచినీటి సౌకర్యం కలుగుచేయాలని కోరారు.

టెక్నికల్ ఆఫీసరు శ్రీ యస్. ఎల్. ఎన్. మూర్తి నివేదిక సమర్పిస్తూ, 1050 మంది రైతులకు ఆహార ధాన్యాలు నిల్వ చేయడంలో అధునిక పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరిగినట్లు చెప్పారు.

టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ వై. రామారెడ్డి వందన సమర్పణ చేశారు.

తహశిల్దార్ శ్రీ టి. త్యాగరాజు, బరోడా బ్యాంకు బహుళార్థక సేవా ప్రతినిధ్యం కేంద్రం మేనేజర్ శ్రీ యస్. జి. రాఘవేంద్రరావు, వ్యవసాయ సహాయాధికారులు శ్రీ బి. ఎస్. యన్. రాజు శ్రీ వై. లక్ష్మణరావు శ్రీ వి. పుల్లయ్యలరాజు, శ్రీ పిల్లి నాథరాజు ప్రభృతులు పాల్గొన్నారు [స్వ.వి.]

తణుకు రిటైరు పోలీసు ఉద్యోగుల సంఘ కార్యవర్గం

తణుకు, జూన్ 3 . ఇటీవల తణుకు రిటైర్డు పోలీసు ఉద్యోగుల సంఘం ఆర్ ఎస్. ప్రకాశరావు అధ్యక్షతన సమావేశమై కొత్త సంవత్సరమునకు క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు శ్రీ ఆర్ ఎస్. ప్రకాశరావు [తణుకు], ప్రెసిడెంటు: శ్రీ వై. సత్యనారాయణ [తణుకు], వైస్ ప్రెసిడెంటు : శ్రీ ఆర్. వీరరాజు [కొవ్వూరు] కార్యదర్శి : శ్రీ అబ్దుల్ అజీజ్ [తణుకు] కోశాధికారి : శ్రీ పి. అదినారాయణ [తణుకు]

కాకినాడ యంగ్ మెన్స్ హోపికబ్ కార్యవర్గం

కాకినాడ, జూన్ 3 : యంగ్‌మెన్స్ హోపికబ్ కాకినాడ [రిజిస్టర్డు] జనరలబాడీ సమావేశంలో శ్రీ దంటు సూర్యారావు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శ్రీ పి. రామం ఉపాధ్యక్షులుగా, శ్రీ పి. రాఘవరావు కార్యదర్శిగా, డాక్టరు పి. మోహనరావు కోశాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. [స్వ.వి.]

చెరుకుపల్లిలో "కృష్ణపక్షం" నాటక ప్రదర్శన

చెరుకుపల్లి, జూన్ 3 . రేపల్లె తాలూకా చెరుకుపల్లిలోని సాహితీ కళాసమితివారు తమ సమితి ప్రదర్శనగా 'రసమంజరి విజయవాడ వారిచే 'కృష్ణపక్షం' నాటకం ప్రదర్శింపజేశారు నటీ నటులు నాటకాన్ని రక్తికట్టించారు.

పగడ శిలంక యాత్ర

చిరాల, జూన్ 3 . బవుధ మతస్థులు పర్యరత్ని సిలోనులో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమములు చేపట్టి చేస్తున్న సాంఘిక సేవా పథకాలను పరిశీలించి రావటానికి శాసనసభ్యులు శ్రీ నగడ కోటయ్య వారంరోజు జలు సిలోను పర్యటిస్తున్నట్లు విలేకరులకు చెప్పారు. [స్వ.వి.]

సంజీవయ్యను రిహరిజనులకు ఇళ్ళస్థలాలు

[ఆంధ్ర పత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూన్ 3 : గుంటూరు పట్టణంలోని సంవయ్యనగర్‌లో నిరుపేద హరిజన, గిరిజన ప్రజలు దేవస్థానంవారి భూమిలో నివసిస్తున్నారు. ఆ భూమికి ఎకరాకు పదివేల రూపాయల రేటును ప్రభుత్వంవారు నిర్ణయించి, ఆక్రమణదారులు ఆ రేటును చెల్లించినట్లయితే తాము నివసిస్తున్న స్థలం వారు దారులు అవుతారని తెలియజేసింది. ఆ డబ్బు తమకు కట్టమంటే తమకు కట్టమని కొన్ని సంఘాలవారు ప్రచారం చేస్తున్నారు. అధికార బాధ్యతలేని సంఘాలకు డబ్బు కట్టకుండా దేవాదాయ శాఖ వారికి గాని, బ్యాంకులో గాని కట్టితే సొమ్ము భద్రంగా ఉంటుంది.

ఈ విషయాలను సంజీవయ్య సేవా సమితి అధ్యక్షుడు శ్రీ డి. పాంచారయ్య ఒక ప్రకటనలో వివరించి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనరుకు పంపారు. హరిజనులు డబ్బు కట్టి చోటు చూపి వారు నివసించే చోటును భద్రం చెయ్యవలసిందిగా కూడా ఆయన కోరారు.

విస్తృత పద్ధతిలో ఎగ్జిబిషన్: గుంటూరు కృషి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూన్ 3 : గుంటూరు లీడ్ ఫెయిర్ అండ్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీవారు పట్టణంలో నిర్వహించిన రెండవ వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనం గురించి సమీక్షించి వచ్చే సంవత్సరం మరింత విస్తృత ప్రాతిపదికపై దీనిని నిర్వహించడానికి తీసుకోవడానికి సర్యలు ఆలోచించడం నిమిత్తం గురువారంనాడు ఒక సమావేశం జరిపారు. జిల్లా కలెక్టరు శ్రీ జె. రాంబాబు అధ్యక్షత వహించారు. పట్టణ మధ్య ప్రాంతంలో క్రిస్టమస్ ప్రాంతాలు యితర రాష్ట్రాలవారు కూడా పాల్గొనగల వసతులతో ఎగ్జిబిషన్ నిర్వహించినట్లయితే ఆకర్షణ ఎక్కువగా ఉంటుందనే అభిప్రాయాన్ని పలువురు వక్తలు వ్యక్తం చేశారు. రెండవప్రదర్శన 45 రోజులు జరుగగా రెండున్నర లక్షల మంది తిలకించారు.

కొంకిమళ్ళ మృతికి సంతాపం

విజయవాడ దాన వ్యులు, ప్రముఖ న్యాయవాది శ్రీ కొంకిమళ్ల నాగభూషణరావు మే 28వ తేదీ కాలధర్మం చెందడం పట్ల పలు సేవా సంస్థల ప్రముఖ కార్యకర్త శ్రీ గుడివాడ పుల్లారావు గుంటూరులో గురువారంనాడు తన సంతాపం తెలియజేస్తూ హిందీ ఉద్యమానికి, గ్రంథాలయ ఉద్యమానికి కూడా శ్రీ నాగభూషణం గణనీయమైన సేవ చేశారన్నారు.

* * *

గుంటూరు జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా శ్రీ కె. శేషులు శ్రీ కె. రాములు స్థానంలో శ్రీ ఎ. బి. కృష్ణారెడ్డి కోఆప్ట్ చేసుకోబడ్డారు. గుంటూరులో ఆదివారంనాడు జరిగిన సభలో ఈ నియామకం జరుగింది.

లేఖలు

శంకరాభరణం

ఆర్యా, శంకరాభరణం చిత్రంపై 21—5—80న ఆంధ్రపత్రికసంచికలో ప్రచురించబడిన లేఖ చూసినా సం. లేఖకుడు ఈ చిత్రంలోని బాగోగులన్నీ అంతగా అర్థం చేసుకోనక, దర్శకుడు విశ్వనాథ్‌గారియందు ద్వేషముతోనూ, విగిలిన విషయములలో పక్షపాతముతోనూ ఆలోచించారని చెప్పవలసియుంటుంది. ఒక చిత్రం యొక్క గొప్పతనం ఆ చిత్రంలోని కథ,సంగీతం, కథా సంవిధానం, దర్శకత్వం, నటీనటుల ప్రతిభ మున్నగు అంశములపై నిర్ణయించవలెను కాని, ఇతర చిత్రములతో పోల్చికాదు. అయినా, చిత్రం బాగోగుల విషయంలో పరిమితి ఇదియని నిర్వచించలేము. ఏ చిత్రం కూడా పరిపూర్ణత్వం సంతరించుకున్నదనియనలేము, ప్రతి చిత్రంలోనూ [అది ఎంతగా ప్రజాదరణ పొందినప్పటికీ, ఎన్ని అవార్డులు గెలుచుకున్నప్పటికీ] కొన్ని చిన్నవో, పెద్దవో లోపములుంటూనే యుంటవి. ఆ చిన్న లోపములను చూసి, ఒక చిత్రమును విమర్శించుట సమర్థనీయం కాదు.

లేఖకుని దృష్టిలో శంకరాభరణం, రామారావుగారు నటించిన అడవి రాముడు, యమగోల కన్నా, నాగేశ్వరరావుగారునటించిన హిట్ అయిన చిత్రాల కన్నా ఎక్కువగా ఆర్థిక విజయం పొందలేదు. ఆయా చిత్ర నిర్మాతలు పబ్లిసిటీ కోసం కలర్ఫుల్ తరచూ పత్రికలలో ప్రకటిస్తూ యుండెడివారు. అయితే శంకరాభరణం చిత్ర నిర్మాతలు ఈ పద్ధతికి పూనుకొనలేదు. శంకరాభరణం చిత్రం కన్నా అడవి రాముడు, యమగోల లేదా వేటగాడు చిత్రములు ఉత్తమమైనవని ఎవ్వరూ అనలేరు [లేఖకుడు కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తారని ఆశిస్తాను]. యమగోల, అడవిరాముడు చిత్రములు కేవలం లోక్లాస్ [మాస్ క్లాస్] ఆదరణతో విజయం సాధించినవి. అయితే, శంకరాభరణం చిత్రం అటు క్లాస్ వర్గాన్ని, ఇటు మాస్ వర్గాన్ని అలరించి, అందరిచేతఆదరించబడిన చిత్రం. శంకరాభరణం చిత్రం బాపుడుగారిదనీ నేను ఇంత వరకూ ఎవరి నోటినుంచి వినలేదు. అలా యమగోల ఇత్యాది చిత్రములు ఇటువంటి తరహాకు చెందినవని లేఖకుడు చెప్పగలరా? అయినా, ఆ చిత్రములు గత 30 సం.లుగ తెలుగు చిత్రసీమలో నిలదొక్కుకున్న పెద్ద నటీనటులున్న చిత్రములు. కాని, శంకరాభరణంలో నటీనటులు శ్రీ సోమయాజులు సినిమా రంగమునకు కొత్తవారూ. కుమారి మంజు భార్గవి ఇంతకు పూర్వము అంత పేరు ప్రఖ్యాతులు లేనివారు. ఈ దృష్టిలో చూస్తే లేఖకుడు పేర్కొనిన చిత్రములకంటే శంకరాభరణం చిత్రం ఎక్కువగా విజయవంతమయినట్లే.

ఇక, ఈ చిత్రం నూరోరోజుల పండుగ సందర్భంలో విజయవంతంగా నడపిన సందర్భంలో జరుగుచున్న అభినందన సమావేశములు లేఖకుడు దర్పాలుగ వర్ణించుట అసమంజసం. ఒక చిత్రం విజయవంతముగా నడిచినప్పుడు ఇటువంటి అభినందన సమావేశములు ఏర్పాటు కావటం సర్వసాధారణం. అదివి రామారావు శతదినోత్సవ సభ, రెండవపండుగ దినములు ప్రదర్శించబడినప్పుడు ఏర్పాటు చేయబడినప్పుడు సభ ఎంత ఘనంగా జరిగింది శ్రీ లేఖకుడు మరచినటు న్నారు.

ఇక ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పాటలు బాగుగా పాడలేదని లేఖకుడు చేసిన విమర్శ కేవలం పక్షపాత దృష్టితో కూడినట్టిది. ఒక పాటను గాయకుడు పాడిన విధానమును, ఇతర గాయకులు పాడిన విధానముతో పోల్చుట తగదు. ఒక వేళ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఘంటసాల వలె పాడియుంటే టోన్‌ను ఇమిటేట్ చేసినారని లేఖకుడు విమర్శించియుండేవారు కదా! ఉన్నంతలో శ్రీ ఎస్. పి. ఈ చిత్రంలో పాటలు అత్యుత్తమంగా పాడినారనేది అందరూ గుర్తించవలసిన విషయం.

ఎం. కె. రాంప్రసాద్, కేర్. శ్రీ బి. వి. ఎల్. కాంతారావు, 5—40—3, 5—2 బ్రాడీపేట, గుంటూరు—2.

తపాలాశాఖ

ఆర్యా ! మన దేశంలో తపాలా శాఖ సవిచేస్తున్న తీరు అసంతృప్తిని కల్గిస్తున్న దనుటకు వివరిస్తున్నాను. సమీప ప్రాంతములకు చేరవల్సిన ఉత్తరములు కూడా ఎక్కువ సమయమును తీసుకొనుటవలన ముఖ్య విషయములు తెల్పుటకు అవకాశం లేకపోవుచున్నది. విజయవాడ నుండి విజయవాడకు చేరవల్సిన ఉత్తరము తీసుకున్న సమయం వారంరోజులయితే, ఇక సమీప ప్రాంతముల సంగతి సరేసరి. కాబట్టి ఈ విషయంలో తపాలా శాఖను పునర్వ్యవస్థీకరించమని, అందులకై రాష్ట్ర పోస్ట్‌మాస్టర్ జనరలుల సమావేశాన్ని ఏర్పాటు చేయమని, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖకు మనవి.

ఆత్రేయపురపు శ్రీరామ్, అంతర్వేది పాలెం, రాజోలు తాలూకా [తూ. గో.]

అరణ్య కాండ

* యామిళల పద్మనాభస్వామి *

55 వ పద

రామోనామ సదర్మాత్మా
త్రియులో కేషు విశ్రుతః
దీర్ఘబాహు

7 రాష్ట్రాలలో అధికారం కాంగ్రెసు [ఐ] కైవసం

న్యూఢిల్లీ, జూన్ 3 : 1977లో సార్వత్రిక ఎన్నికల తర్వాత ఉదాపుగా రాజకీయ రంగం నుంచి తెరమరుగయిపోయిన కాంగ్రెసు (ఐ) ఇప్పుడు కక్ష, కోల్పోయిన దేశంలో హిందీ భాషా ప్రాంతంలోనూ, పక్కన భాషా తంలోనూ తిరిగి అధికారాన్ని కైవసం చేసుకున్నది.

ఈ పార్టీ అత్యధిక జనభాగల్గిన ఉత్తర ప్రదేశ్‌లోనూ, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒరిస్సా, రాజస్థాన్‌లలోనూ 2/3 వంతు మెజారిటీని సంపాదించినది. మహారాష్ట్ర, పంజాబ్‌లలో విస్పష్టమైన మెజారిటీ సాధించింది.

అయితే, యూ క్షేత్రయాత్రలో, తమిళనాడులో మాత్రం ఇం.కాం. అఖిల భారత అన్నా డి. ఎం. కె.చేత నిలువరించబడింది. అక్కడ అన్నా డి. ఎం. కె. ఖచ్చితమైన మెజారిటీ సంపాదించింది.

బీహార్‌లో నిన్నార్తాత్రి 11 గంటలకు తెలిసిన ఫలితాలు ప్రకారం 117 స్థానాలను ఇం.కాం. గెల్చుకొని, ఇక విస్పష్టమైన మెజారిటీ సాధించటానికి కేవలం 38స్థానాలే గెలువవలసి ఉన్న స్థితికి రాగలిగింది.

ఉత్తరప్రదేశ్‌లో రాత్రి 11 గంటల వరకు ఫలితాలు వెల్లడిఅయిన 377 స్థానాలలో ఇం.కాం 285స్థానాలు సంపాదించింది. యు. పి. అసెంబ్లీ మొత్తంసభ్యత్వం426.

పోతే, దక్షిణాదిన కేరళ, తమిళనాడు తూర్పున బెంగాల్, ఈశాన్య ప్రాంతంలో త్రిపుర మినహా, ఇం.కాం. పార్టీ, ఇప్పుడు మిగిలిన దేశంలో అంతటా అధికారాన్ని సంపాదించింది.

ఈ అద్భుత విజయం లభించడంలో ఇందిరా కార్యక్రమం పాదాపది ధర్మికి నిలువురుస్తుంది. అక్కడ మేము పార్టీ కేంద్ర పార్లమెంట్ బోర్డు, మాతృ రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాల్ని పంచేందుకు నాయకులను నిర్మించేందుకు సమావేశం అవుతున్నది.

యు పి. లో ఇద్దరు మాజీ ముఖ్య మంత్రుల ఓటమి

రెండు నియోజక వర్గాల నుంచి యు. పి. విధాన సభకి పోటీచేసిన మాజీ ముఖ్య మంత్రులు రెండుగురు శ్రీ బనారసీదాస్, శ్రీ రామ్‌నరేష్‌యాదవ్, మాజీ ప్రభుత్వంలో అనేక మంది మంత్రులూ, ఇం. కాం. చేతిలో, పెద్ద దెబ్బ తిన్నారు.

ఇం. కాం. విజేతలలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ [ఐ] అధ్యక్షులు శ్రీ సంజయసింగ్, రద్దయిన విధాన సభలో లెజిస్లేచర్ పార్టీ నాయకుడైన శ్రీ గులాబ్‌సింగ్, కేంద్రమాజీ మంత్రి శ్రీ బి. ఎం. కపూర్, ప్రముఖులుగా ఉన్నారు.

బీహార్‌లో కాంగ్రెస్ [యు] ప్రముఖుడు శ్రీ రామ్‌లఖన్‌సింగ్ యాదవ్ రెండు నియోజక వర్గాలలో భక్తియార్ పూర్, పాలిగాంలలో, పోటీ చేసి, రెండు నియోజక వర్గాలలోనూ అత్యధిక మెజారిటీ తో గెలుపొందారు.

మధ్యప్రదేశ్‌లోని నరసింగ్‌పూర్‌లో మాజీ కేంద్ర మంత్రి శ్రీ భాను ప్రకాష్‌సింగ్ [ఇం. కాం.], శ్రీ సిర్దార్లాల్ [బి. జె. పి.] తో వోడిపోయారు.

ముఖ్యమంత్రిగా పదవి కాంం అత్యంత స్వల్పంగా పరిణమించిన మాజీ ముఖ్య మంత్రి శ్రీ సుందరలాల్‌పట్వా, సిహోర్ స్థానాన్ని నిలబెట్టుకొన్నారు.

ఇదివరకటి జనసంఘానికి బలమైన రాష్ట్రంగా ఉండిన రాజస్థాన్‌లో ఇం.కాం. 133 సీట్లను గెల్చుకొని మొత్తం అసెంబ్లీ సీట్లు 200.133 సీట్లు ఇం. కాం. సాధించింది. భారతీయ జనతా పార్టీకి 30 సీట్లు చేకూరాయి తమిళనాడులో ఇం.కాం.,డి. ఎం.కె. సంస్థలతో కూటమి 69 సీట్లు మాత్రమే, సంపాదించింది. 129 సీట్లు ఎ. ఐ. ఎ. డి ఎం. కె.కు వచ్చి స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అర్హతను పొందింది.

1977 ఎన్నికల తర్వాత కేంద్రంలోను హిందీ భాషా రాష్ట్రములలోనూ పాలన సాగించిన జనతా పార్టీ ఆ తర్వాత చీలికలలో, ఎన్నికలలో తీవ్ర విభూతానికి గురి అయినది.

అసెంబ్లీ ఎన్నికలు జరుగబోయే వేళకు ఏర్పాటు అయిన భారతీయ జనతా పార్టీ, ఇదివరకటి జనసంఘ్‌కు బలమైన కేంద్రాలుగా వున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కొంత ప్రతిఘటనను ఇవ్వగలిగింది. మొత్తం 7 రాష్ట్రాలలో కలిసి, బి.జె.పి. 108 సీట్లు సంపాదించి ఉత్తరప్రదేశ్, బీహార్‌లో చరన్ సింగ్ జనతా పార్టీ నామమాత్రంగా కొన్ని సీట్లు సంపాదించి, ఒరిస్సాలో, ఇంకా కొంచెం తక్కువగా సంభవించింది.

గుజరాత్, మహారాష్ట్రలలో వినోబా, శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతలోని జనతా, విగతా చోట్ల పూర్తిగా తుడిచి వేయబడింది. శ్రీ రాజనారాయన్ నాయకత్వంలోని జనతా పార్టీ ఉత్తరప్రదేశ్‌లో మూడు సీట్లు మాత్రం సంపాదించగలిగింది.

—:o:—

ఉత్తరప్రదేశ్‌లోని సోహినగర్‌వద్ద ఒక పోలింగ్ కేంద్రంవద్ద మే 28న 80 ఏళ్ల అంధుడు తన వోటు పాక్కు వినియోగించుకొంటున్న దృశ్యం.

విశాఖపట్నంలో

సిటీ సర్వీసువల్ల ఆర్. టి. సి. కి రోజుకు రు. 80 వేలు రాబడి

విశాఖపట్నం, జూన్ 3 : ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థవారి విశాఖపట్నం సిటీ సర్వీసులలో రోజుకు అన్నాయాభై వేల మందికి పైగా రాకపోకలు సాగిస్తుఉంటారు, రోజుకు రు 80వేలు సంస్థకు రాబడి ఉంటుంది.

ప్రయాణికుల రద్దీని తట్టుకోవడానికి ఈ పవిత్రపురం జనవరిలో బస్సుల సంఖ్యను 156కు పెంచారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వచ్చిన తరువాత ఏర్పడే రద్దీని తట్టుకునే దృష్ట్యా ఏర్పాటులకు కావలసిన వివరాలను ఎన్. ఎ. ఐ. ఎల్‌ను కోరారు.

ప్రయాణికులకు ఎదురయిన పెక్కు సమస్యల పరిష్కరించడంలోను అడపిల్లలను వేధించడంలోను తినడాన్ని అరికట్టడంలోను ప్రజల సహకారాన్ని కార్పొరేషన్ అధికారులు అర్థిస్తున్నారు. ఆడపిల్లలను వేధించుకు తినేవారు అప్పుడప్పుడు రన్నింగు సిబ్బందిపై చెయిచేసుకోవడం కూడా జరుగుతున్నది.

విశాఖపట్నంకు కార్గో సర్వీసు

సబ్బవరం సమీపంలోని అచ్యుతాపురం నుంచి విశాఖపట్నంకు మొదటి కార్గో బస్సు సర్వీసు త్వరలోనే ప్రవేశపెడతారు.

ఈ బస్సులో 26 సీట్లు ఉంటాయి. సరకు రవాణా పెరుగుతుంటే ఇంకా ఎక్కువ సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

రైతుల ప్రయోజనం కోసం ఈ కార్గో బస్సు రోజు పెక్కు పర్యాయలు రాకపోకలు సాగిస్తుంది.

—:o:—

శ్రీమతి గాంధీతో దర్బారాసింగ్ భేటి

చండీఘర్, జూన్ 3 : కాంగ్రెసు[ఐ] పంజాబ్ విభాగం అధ్యక్షుడు శ్రీ దర్బారా సింగ్ నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో సంభాషణలు జరిపారు.

పంజాబ్ ముఖ్యమంత్రి పదవిని అభిలషించే వారిలో శ్రీ దర్బారాసింగ్ ముఖ్యుడు.

రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెసు విస్పష్టమైన మెజారిటీ సాధించిన అనంతరం ఏర్పడిన రాజకీయ పరిస్థితిని వారు చర్చించినట్లు అధికార వర్గాలవారు తెలియజేశారు. పంజాబ్‌లో శాసనసభా నాయకత్వం విషయం కూడా వారిమధ్య ప్రస్తావనకు వచ్చింది.

ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెసు అఖండ విజయం సాధించినందుకు శ్రీమతి గాంధి నివాసగృహం వద్దకు ఎందరెందరో వచ్చి ఆమెను అభినందిస్తున్నారు.

అనేక మంది కాంగ్రెస్ [ఐ] కార్యకర్తలు వచ్చి ఆమెను అభినందించారు.

నెల్లూరులో కిసాన్ సమ్మేళన్ రాష్ట్రసదస్సు

నెల్లూరు, జూన్ 3 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సమ్మేళన్ రాష్ట్ర సదస్సు నెల్లూరులో జూన్ 15వ తేదీన జరుగుతుందని హ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ బి. పాపి రెడ్డి చెప్పారు.

అఖిల భారత కిసాన్ సమ్మేళన్ నాయకులు శ్రీ దేశిలాల్, శ్రీమతి చంద్రవతి ఎరేంద్ర సింగ్, నారాయణ స్వామి, పి. తిమ్మారెడ్డి, గొతులచ్చన్న, జాగర్లమూడి చంద్రశేఖరులు, పి. జనార్దన్ రెడ్డి, డి. సత్యనారాయణ యం, పి. ప్రభృతులు పాల్గొంటారు.

రైతు బాంధవుడు గ్రామం బాగుపడాలనే చిన్నకారు రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగాలేదని శ్రీ పాపిరెడ్డి అన్నారు. [స్వ.వి.]

గుడిసెలు కూలేసి ఉత్తర్వులకు నిరసన

భీమవరంలో పెద్ద ప్రదర్శన

భీమవరం, జూన్ 3 : పట్టణం లోపల గానీ, వెలుపలగానీ, పల్లెల్లోగానీ, పోరంబోకు స్థలాల్లో పేదవారి గుడిసెలను కనీసం నోటీసు కూడా జారీ చేయకుండా కూలగొట్టే ప్రభుత్వ ఉత్తర్వులకు నిరసన తెలియజేస్తూ భీమవరం తాలూకా పేద ప్రజా సమితి మే 30న ఇక్కడ పెద్ద ప్రదర్శన చేశారు.

ప్రదర్శకులు పూర్ణోగేంపుగా తాలూకా కార్యాలయం వద్దకు వెళ్లి తహసీల్దారు ద్వారా జిల్లా కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు.

సర్వశ్రీ వి. సత్యనారాయణ, బి. ఎస్. రాజు, కె. జాన్ ప్రభృతులు తహసీల్దారుకు తమ సాధక బాధకాలు వివరించారు. గుడిసెలు కూలగొట్టే ఈ ఉత్తర్వుపై ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

అంతకు ముందు శ్రీ చొక్కా కృష్ణమూర్తి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

శ్రీ ఇ. ఎస్. రాజు మాట్లాడుతూ, గుడిసెలను తొలగించదలచిన పక్షంలో, గుడిసెవాసులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ ప్రభుత్వ ఉత్తర్వు ఉపసంహరింప జేసేందుకు పేద ప్రజలంతా సమైక్యంగా పోరాటం సాగించాలని వక్తలు విజ్ఞప్తిచేశారు.

ప్రదర్శకుల కోర్కెలను కలెక్టరుకు తెలియజేస్తామని తహసీల్దారు శ్రీ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దారు శ్రీ కె. వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. [స్వ.వి.]

శ్రీ ఎం.ఎస్. సంజీవరావుకి డాక్టరేట్ బహూకరణ

కాకినాడ, జూన్ 3 : కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ షీడిస్ కార్పొరేషన్ చైర్మన్ అయిన శ్రీ ఎం. ఎస్. సంజీవరావుకి ఆంధ్ర



విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు బిజినస్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ [పి. హెచ్. డి.] డిగ్రీని అందజేశారు. శ్రీ సంజీవరావు "ఇండియన్ టెక్నోక్రాట్ ఎక్స్‌పోర్టు" అంశంపై డిసెర్టేషన్ పై విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు విజయనగరం న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఇంగో వార్నర్, ఉత్కల విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సూర్యకాంతరావు, కర్నాటక విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ సి. సి. పటాన్‌శెట్టి శ్రీ రావు థీసిస్‌ను పరిశీలించి శ్రీ సంజీవరావుకు పై అంశంపై డాక్టరేట్ ఇవ్వవలసిందని విశ్వవిద్యాలయానికి సిఫార్సు చేశారు. పార్లమెంటులో కొంతమంది పి. హెచ్. డి. ఉన్నసభ్యులు ఉన్నను, పార్లమెంటు సభ్యుడొకరుంటూ స్వయంగా పి. హెచ్. డి. పొందిన వారిలో శ్రీ సంజీవరావు ప్రథములు. శ్రీ సంజీవరావు వరుసగా మూడు పర్యాయములు కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం సభ్యులుగా ఎన్నికవడమే కాక, వరుసగా మూడు పర్యాయములు ఆంధ్రప్రదేశ్ షీడిస్ కార్పొరేషన్‌కి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

—:o:—

జూపూడిలో సమత యువజన సంఘం

గుంటూరు, జూన్ 3 : సత్తెనపల్లి తాలూకా జూపూడి గ్రామ హరిజన యువజనులు సమత యువజన సంఘమును ఏర్పరచుకొని హరిజనవాడల విద్యుత్ సౌకర్యాల అవశ్యకతను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సంఘానికి అధ్యక్షులుగా శ్రీ జనియోల యేసు, కార్యదర్శిగా శ్రీ చిన్న ఆదాం ఎన్నుకోబడ్డారు. [స్వ.వి.]

నూతన రాజ్యాంగ రచన: ముఖ్యమంత్రి చెన్నారెడ్డి సూచన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జూన్ 3: ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఉపయుక్తమైన విధంగా, కొత్త రాజ్యాంగాన్ని రచించవలసిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి సోమవారం సాయంత్రం ఇక్కడ సూచించారు.

భారత సంవిధానం [రాజ్యాంగం]లెలుగు ప్రతిని జాబిలిహిల్లలో జరిగిన సభలో ముఖ్య మంత్రి ఆవిష్కరిస్తూ, కొత్త రాజ్యాంగం రచనకు అవసరమైన కొత్తరాజ్యాంగం సరిపడత్తు ఏర్పాటు చేయాలన్నారు.

సభకు కేంద్ర న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, రాజ్యాంగానికి ఎన్ని సవరణలు జరిగినా దోషం లేదని అన్నారు. బలహీన వర్గాలకు మంచి చేయాలన్న జరగని పరిస్థితి గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

షెడ్యూల్డు కులాలు, జాతుల వారికి పంచాయతీరాజ్య సంస్థల్లో స్థానాలు రిజర్వేషన్‌పై రిట్లు దాఖలు అయినందున ఆ సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేక పోతున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆశలను ప్రతిబింబించేసి, వాటిని కార్యరూపం దాల్చేట్లు చేసేందుకు వీలుగా సంవిధాన [రాజ్యాంగం] కొత్తగా రచించుకోవలసిన తరుణం వచ్చిందని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

భారత సంవిధానం తెలుగు అనువాదం వచ్చినందుకు ముఖ్యమంత్రి హర్షం వెలిబుచ్చుతూ, ప్రాంతీయ భాషల అభివృద్ధి వల్ల, దురభిమానాలు పెరగకుండా జాతీయ సమగ్రత పటిష్టం కావాలని అన్నారు అనువాద గ్రంథం సాధికారమైనదిగా కోర్టులు పరిగణించేందుకు వీలుగా, దానిని తరలో సంవిధానం తీసుకుంటున్నారని డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

దేశ సమైక్యతకు భంగం కలగకుండా, ముందుకు పోవలసిన సంధి సమయంలో ఉన్నామని, అందువల్ల, సంవిధానం [రాజ్యాంగం] కొత్తగా రచించుకోవాలని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

సంవిధానం తెలుగు అనువాదం తొలి ప్రతిని డాక్టర్ చెన్నారెడ్డి ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారికి అందించారు.

కేంద్ర న్యాయ శాఖామంత్రి శ్రీ శివశంకర్ మాట్లాడుతూ ఏ దేశానికైనా సంవిధానం మూలాధారమని, మన సంవిధానం సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల దస్తావేజు అని అభివర్ణించారు. సాంఘిక ఆర్థిక సమానత్వ సాధనకు అందరి కృషి అవసరమని ఆయన తెలిపారు. తారతమ్యాలు లేని సామాజిక వ్యవస్థ ఏర్పాటుకు రాజ్యాంగంలో వీలు కల్పించబడిందనీ, దానికి తగినట్లు నిర్వచనాలు చేయాలని న్యాయ స్థానాలకు ఆయన సూచించారు.

సంవిధానం తెలుగు ప్రతికి తుది రూపాన్ని ఇచ్చి రూపురేఖలు చేర్చడంలో విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రదర్శించిన శ్రద్ధను ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ శివశంకర్ ప్రస్తుతించారు.

తొలుత కేంద్ర శాసన విభాగం కార్యదర్శి శ్రీ ఆర్. వి. ఎస్. పేరశాస్త్రి స్వాగతం పలికారు. రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి శ్రీ ఎం. నారాయణరావు నివేదికను సమర్పించారు.

అధికారభాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు, రాష్ట్ర న్యాయశాఖా మంత్రి శ్రీ వై. వెంకట్రావు, విద్యామంత్రి శ్రీ టి. వెంకటాచారిరెడ్డి ప్రసంగించారు.

కేంద్ర న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వై. జాకిసోర్ శర్మ వందనసమర్పణ చేశారు.

యు.పి. లో కాంగ్రెసు(ఐ)కి 2/3 వంతుల మెజారిటీ

లక్నో, జూన్ 3 : ఉత్తరప్రదేశ్ విధాన సభ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్ మూడింట రెండు వంతుల మెజారిటీతో ఘన విజయం సాధించింది.

రెండు దశాబ్దాలకు పూర్వం కాంగ్రెసు పార్టీ ఇంతటి ఘన విజయాన్ని సాధించగలిగింది.

మొత్తం 425 స్థానాల్లో 377 స్థానాల ఫలితాలు ప్రకటింపబడ్డాయి. ఇందిరా కాంగ్రెసుకు 285 స్థానాలు లభించాయి.

1957లో 430 స్థానాలుగల యు. పి. శాసన సభలో కాంగ్రెసుకు 286 సీట్లు వచ్చాయి.

ఇందిరా కాంగ్రెసుకు లభించిన ఘన విజయం ప్రతిపక్షాలను దాదాపు నామమాత్రావశిష్టం చేసింది. శ్రీ చరణ్‌సింగ్ నారాయణత్రంలోగల జనతా పార్టీకి మాత్రం 48 సీట్లు లభించాయి.

కాంగ్రెసు [యు]—8, భారతీయ జనతా 6, రాజనారాయన్ జనతా —3 స్థానాలను దక్కించుకోగలిగాయి.

రద్దయిన శాసన సభలో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు 76 మంది మాత్రమే ఉన్నారు. కాంగ్రెస్ [ఐ]కి ఇప్పుడు లభించిన ఘన విజయం ఎంతో విశేషమైనదిగా పరిగణింపబడుతోంది.

1967 ఎన్నికల్లో అవిభక్త కాంగ్రెస్ 199 స్థానాలను గెలుచుకున్నది.

ఆ తరువాత 1969 ఎన్నికల్లో 219, 1974 ఎన్నికల్లో 213 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకున్నది.

గత సార్వత్రిక ఎన్నికల్లో 351 స్థానాలను కైవసం చేసుకొని జనతా పార్టీ యు.పి.లో అధికారంలోకి వచ్చింది.

కేంద్రం, రాష్ట్రాలలో ఒకే పార్టీ పాలనకు ఓటరు మొగ్గు: దండావతే

న్యూఢిల్లీ, జూన్ 3 : ఒకే పార్టీకి కేంద్రంలోను, రాష్ట్రాలలోను పరిపాలించే అవకాశం ఇవ్వడం పట్ల వోటర్లు మొగ్గు చూపుతున్నారని ఇప్పుడు జరిగిన శాసన సభల ఎన్నికల ఫలితాలు దృవపరిచాయని జనతా పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ మధు దండావతే వ్యాఖ్యానించారు.

1977లో కూడా వోటర్లు ఇదే వైఖరిని అవలంబించారని ఆయన అన్నారు.

అయితే ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో జనతా సాధించిన విజయాలను వోటర్లు గుర్తించకపోవడం దురదృష్టకరమని శ్రీ దండావతే అన్నారు.

ఎన్నికల్లో పెచ్చరిల్లిన హింసాకాండపై పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ మాట్లాడుతూ,

అస్సాం సమస్యపై త్వరలో రాజకీయ పార్టీల సర్వసమావేశం

గౌహతి, జూన్ 3 : [illegible] యువ సమస్యకు [illegible] దారి చూపుతుందని ప్రధానమంత్రి తమతో [illegible] రాజకీయ పార్టీల సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

మే 31న జరిగిన రాజకీయపార్టీల సమావేశంలో పాల్గొనని భారతీయ జనతాపార్టీ, జనతాపార్టీ, లోక్‌దళ్ పార్టీలకు కూడా ఆహ్వానాలు పంపబడతాయని అస్సాం గవర్నర్ సలహాదారు శ్రీ రామమూర్తి తెలియజేశారు.

అస్సాం సమస్యకు అంగీకృత పరిష్కారం ఒకటి జరగనున్న సమావేశంలో రూపొందింపబడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఒరిస్సాలో కాంగ్రెసు [ఐ] అపూర్వ విజయం

— నాల్గింట మూడువంతుల మెజారిటీ

భువనేశ్వర్, జూన్ 3 : ఒరిస్సా శాసన సభ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెసు ప్రదర్శనం అపూర్వంగా వీచింది.

147 స్థానాలు గల శాసనసభలో శ్రీ జె. బి. పట్నాయక్ నాయకత్వాన కాంగ్రెసు [ఐ] నాలుగింట మూడు వంతుల పైగా స్థానాలను కైవసం చేసుకున్నది.

ఇందిరా కాంగ్రెసుకు 115 స్థానాలు లభించాయి. ఇంకా రెండు స్థానాల ఫలితాలు తెలియవలసి ఉంది.

1977 శాసనసభ ఎన్నికల్లో జనతాపార్టీ 110 స్థానాలు సంపాదించింది. ఇప్పుడు ఇందిరా కాంగ్రెసు ఆధిక్యతను అధిగమించింది.

ఇందిరా కాంగ్రెసేతర పార్టీలకు చెందిన హేమాహేమీలు కాంగ్రెసు (ఐ) అభ్యర్థుల చేతిలో ఘోర పరాజయం పొందారు రద్దయిన శాసన సభలో తమకుగల స్థానాలలో ఒక్క దానినికూడా కాంగ్రెసు (ఐ)కోల్పోలేదు.

ఇందిరా కాంగ్రెసు విజయ శంఖారావం పూరించగా, జనతా, కాంగ్రెసు (యు), భారతీయ జనతా, సి. పి. ఐ, సి. పి.ఎం. రాజనారాయన్ జనతా పక్షాలు దాదాపు తుడిచి పెట్టుకు పోయాయి.

బార్కండ్ వర్గాలు, ఫార్వర్డ్ బ్లాక్ సోషలిస్టు యూనిటీసెంటర్ పార్టీలకు కూడా మిగిలింది శూన్యమే.

మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్(ఐ)కి 246 స్థానాలు లభ్యం

భోపాల్, జూన్ 3: 320 స్థానాలుగల మధ్యప్రదేశ్ శాసనసభలో కాంగ్రెస్ [ఐ] మూడింట రెండు వంతుల మెజారిటీ సంపాదించింది.

కాంగ్రెస్ ఐ మొత్తం 246 స్థానాలు సంపాదించగలిగినా, దాని ప్రధాన ప్రతిపక్షమైన భారతీయ జనతా పార్టీకేవలం 60 స్థానాలు మాత్రమే గెలుచుకొన్నది. జనతా జె. పి. 2 స్థానాలూ, జనతా చరన్‌సింగ్ ఒక స్థానం మాత్రం సంపాదించుకున్నవి సి.పి.ఐ. రెండు స్థానాలు, ఆర్. సి. ఐ. 1 స్థానం పొందగా, ఇండిపెండెంట్లు 8 స్థానాలు గెలుచుకున్నారు.

కాకినాడలో రక్షితనీటి పరఫరా : రేటు పెంపుల సంఘం విజ్ఞప్తి

[స్వకీయ విలేఖరి]

కాకినాడ, జూన్ 3 : కాకినాడ జనాభా 1962లో 1,20,000 కాగా ఇప్పుడు దగ్గరగా మూడు లక్షలయింది. అప్పుడు తలసరి 15 గ్యాలన్ల నీరు మదింపు చేయగా ఇప్పుడు 50 గ్యాలన్ల నీరు అవసరమని అధికారుల అంచనా. ప్రస్తుతం సరఫరా కాబడే నీరు ఏమాత్రము చాలదు. 1903లో ప్రజల విరాళాల వల్ల వాటరు వర్క్సు నిర్మించారు. జనాభా పెరుగుదల కనుగుణ్యంగా నీటి సరఫరా అభివృద్ధి చెందలేదు. నడిమి కొంత తక్కువగల పాత నీటి గొట్టాలు, ఎప్పుడో అమర్చారు. వీటిలో నుంచి అధికంగా నీరు సరఫరా జరపడం అసాధ్యం. నీటి కాలుష్యం గొట్టాలు కన్నాలు పడడం వలన కూడా ఏర్పడుతూంది, నీటికి బదులు పెద్ద వ్యాసరేఖ గల గొట్టాలు వెయ్యవలసి ఉంది.

కాకినాడలో 500 పీపీ కుళాయిలు, 3000 ఇంటి కుళాయిలు పనిచేస్తున్నట్లు లెక్క ఉంది. పాతాళగంగ నుంచి నీరు రాదు. కొత్త కుళాయిలు వేయమని దరఖాస్తు పెడితే రు. 2000 విరాళం చెల్లించాలి, మిగతా ఖర్చులు కాక. రోజుకు ఒకటి రెండు గంటల వేళల్లో సన్నని ధారలో ఒక్కొక్క ప్రాంతానికి నీరు దొరుకుతుంది. నీటి సరఫరా పథకాల అమలులు సరయిన పద్ధతులు అవలంబించటంలేదు, అందువల్ల అనవసరమైన యిబ్బందికి ప్రజలు గురి కాలిసి వస్తూంది.

ఏభయి లక్షల రూపాయల క్రొత్త ఫిల్టర్ బెడ్డుల నిర్మాణ పథకం క్రింద మునిసిపాలిటీ అప్పుడే రు. 2 లక్షలు తన చందా క్రింద ప్రభుత్వానికి చెల్లించింది. మిగతాది ఇప్పుడానికి కూడా సిద్ధంగా ఉంది. ప్రజారోగ్య శాఖ వారి పథకాన్ని చాలా కాలము క్రితం అమలుపరచవలసి ఉన్నది. ఫిల్టరు బెడ్‌లు నిర్మాణం వెంటనే ప్రారంభిస్తే సమస్య తేలిక కాగలదు.

కాకినాడలో రక్షిత నీటి సరఫరాకి నోచుకోని ప్రతాపనగర్, అచ్యుతాపురం, ద్వారకానగర్, అశోకనగర్, మెహర్‌నగర్, మరికొన్ని కాలనీలు ఉన్నాయి. వీరంతా నీటి పన్ను చెల్లిస్తున్నా, వీరికి మంచి నీటి సదుపాయము కలుగలేదు. ప్రతాపనగర్‌లో వోవర్ హెడ్ టాంక్ నిర్మాణ ప్రతిపాదన వెలుతురులోకి రావటంలేదు.

కాబట్టి ఈ విషయాలన్నీ గుర్తించి, మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి వెంటనే ఫిల్టర్ బెడ్‌ల నిర్మాణ పథకం అమలు చేయించాలని, మిగతా వార్డులు అన్నీ కార్యాచరణలో పెట్టాలని ప్రజల ఇబ్బందులు తీర్చాలని కాకినాడ రేటు పేయర్స సంఘం విజ్ఞప్తి చేసింది.

—:o:—

డా. జగన్నాథమిశ్రా విజయం

పాట్నా, జూన్ 3: బీహారులోని రుంరుస్‌పూర్ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి డా. జగన్నాథమిశ్రా కాంగ్రెసు [ఐ] పెద్ద మెజారిటీతో గెలుపొందారు. ఆయనకు 70773 వోట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి శ్రీ రామ్‌జీత్ భండారి జనతా—చరన్[]కు 21584 వోట్లు వచ్చాయి.

విడుగురాళ్ల సమితిలో

1400 పూరి ఇండ్లు నిర్మాణం

విడుగురాళ్ల, జూన్ 3 : విడుగురాళ్ల పంచాయతీ సమితి సభల సంఘ సమావేశము శ్రీ గడిపూడి మల్లికార్జునరావు, గురంజాల ఎం. ఎల్. ఏ. అధ్యక్షతన జరిగినది. సమావేశములో విడుగురాళ్ల మండలాభివృద్ధి అధికారి శ్రీ రామినేని బలరామకృష్ణయ్య జరిగిన పనులన్నియును, జరగబోవు కార్యక్రమములను తెలియ జేశారు. సమావేశంలో సమితి ఏరియాలో 2వ దశ క్రింద 22 గ్రామాలలో 1400 పూరిళ్ల నిర్మాణం జరుగుటకు నిర్ణయించడమైనది. ఈ కాలనీలలో రోడ్లు వేయుటకు, మంచినీటి సరఫరాకుగాను 290 టన్నుల బియ్యం వనికి లహారం పథకం కింద ఖర్చు చేయుటకుగాను నిర్ణయించడమైనది.

మొత్తం ఈ పథకం క్రింద రు.10 లక్షలు ఖర్చుచేస్తారు. కరువు నివారణ పథకము క్రింద 17 రోడ్డు పనులు, 4 మంచినీటి బావులు మరమ్మతు రు. 1,90,000 లు వరదల వల్ల నష్టపోయిన రోడ్లకు రు. 20 లక్షలు, తుఫాను వల్ల తెబ్బతిన్నపాటశాలల మరమ్మత్తులకు రు. 2,74,000 లు మరియు రోడ్లమరమత్తులకు రు. 1 లక్ష 30 వేలు మంజూరైనవి. పై పనులన్నియు అమలు జరుగుతున్నాయి. పనికి ఆహార పథకం క్రింద 135 రోడ్ల నిర్మాణమునకు గాను రూ. 11,00,000లు, ఒకపాటశాల భవనమునకు రూ. 40,000లు 14 మంచినీటి బావుల నిర్మాణమునకు రు. 80,000 లు మంజూరు కాబడి పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఈ పథకం క్రింద 145 టన్నుల గోధుమలు, 550 టన్నుల బియ్యం పంపిణీ చేశారు. క్రొత్తగా కోనం మరియు శ్రీ రుక్మిణీపురం గ్రామములకు బస్సు సౌకర్యము కలుగజేయబడునని మాచెర్ల డిపో మేనేజరు తెలియజేసినారు. సమితికి మరియు గ్రామ పంచాయితీలకు రావలసిన పన్నేజి గత నాలుగు సంవత్సరముల నుండి రాకున్నందున సభ్యులు మండలి వికాసాధికారిని తగు చర్య తీసికొనవలసినదిగా కోరి ఉన్నారు. సిమెంటు కొరత వలన కొన్ని పనులుజరగుట లేదని సభ్యులు తెలియజేసినారు. సమితిలోని అన్ని పనులను సమీక్షించి తగిన సలహాలు యివ్వడమైనది సమావేశమునకు గురజాల తహసీలుదారు, విడుగురాళ్ల ఆస్పెంటు డైరెక్టరు వ్యవసాయము వారు మాచెర్ల ఆర్. టి. సి. మ

రేపే ఉదయం ఆటతో విడుదల! ఈ దిగువ కేంద్రాలలో!

విజయవాడ	....	అన్నపూర్ణ (ఏ సి.)
గుంటూరు	...	శేష్‌మహాల్
విశాఖపట్టణం	....	దసపల్లా చిత్రాలయ
విజయనగరం	....	న్యూపూర్ణా థియేటర్
కాకినాడ	....	?
రాజమండ్రి	....	అన్సర థియేటర్
అనకాపల్లి	....	థియేటర్ శ్రీసత్యా
శ్రీకాకుళం	....	మురళి టాకీస్
భీమవరం	....	గోవర్ధన్ పిక్చర్ పాలెస్
ఏలూరు	....	పాండురంగ పిక్చర్ ప్యాలెస్
తాడేపల్లిగూడెం	....	లక్ష్మీనారాయణ టాకీస్
గుడివాడ	....	నీలా మహల్
మచిలీపట్టణం	....	బృందావన్ టాకీస్
తెనాలి	....	ప్రియా డీలక్స్
ఒంగోలు	....	శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్
బళ్ళారి	....	సంతోష్ థియేటర్
అనంతపూర్	....	నీలం థియేటర్
కడప	....	బాలాజీ థియేటర్
కర్నూలు	....	వెరైటీ టాకీస్
తిరుపతి	....	వళని పిక్చర్ ప్యాలెస్
హైదరాబాద్	....	తారకరామా (ఏసి)
సికింద్రాబాద్	....	శ్రీదేవి (ఏసి)
సికింద్రాబాద్	....	చిత్రా టి
వరంగల్	....	నవీన్ థియేటర్
ఖమ్మం	....	అంబే పిక్చర్ ప్యాలెస్
కరీంనగర్	....	భారత్ టాకీస్

13—6....80 నుండి

మద్రాసు	....	సెలెక్ట్
మద్రాసు	....	ఆనంద్ ఏ సి. 70ఎం.ఎం. (ఉ. 11గం.రెఅటలు)

రాజలక్ష్మి కంబైన్స్
ఖిలాడి మొగుడు పెళ్ళాం
పూర్ణా లిమిటెడ్
నిర్మాత: యు.యస్.ఆర్.మోహనరావు
కథ-దర్శకత్వం: కట్టా సుబ్బారావు

క్రీడా రంగం:

కబడీలో మంగళగిరి ఎ. పి. ఎస్. పి. విజయం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, జూన్ 3 : స్వామివివేకానంద మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్, రీడింగ్ రూమ్‌వారు నిర్వహించిన రజతోత్సవ ఇన్విటేషన్ కబడీ పోటీలలో మంగళగిరి ఎ. పి. ఎస్. పి. జట్టు తుది విజయాన్ని సాధించింది. హైదరాబాద్ పోలీస్ జట్టు రన్నర్స్‌గా నిలవగా.

మహిళల విభాగంలో నల్లూరుకు చెందిన సీతారామ్ మహిళల జట్టు విన్నర్స్‌గాను అడ్డతీగల ఏజెన్సీ రిక్రియేషన్ క్లబ్ జట్టు రన్నర్స్‌గాను నిలవగా, బహుమతీ ప్రదానోత్సవానికి శ్రీ బి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎ. సుబ్బారావు ఆంధ్రా బ్యాంకి మేనేజర్ శ్రీ సి. రాజారావు బహుమతులను పంపిణీచేశారు. శ్రీ ఎం. వెంకటరావు వందన సమర్పణ చేశారు.

వాలీబాల్‌లో తిరుపూర్ జట్టు గెలుపు

మహబూబ్‌నగర్, జూన్ 3 : రామకృష్ణారెడ్డి మెమోరియల్ వాలీబాల్‌పోటీలలో తిరుపూర్ టెక్‌స్టైల్స్ [తిరుపూర్] జట్టు ఇండియన్ రైల్వేస్ జట్టును 15—8, 15—12, 16—14 స్కోరులో వోడించి ట్రోఫీని గెలుచుకొన్నది.

ఫుట్‌బాల్: విశాఖ ఓటమి

కలకత్తా, జూన్ 3 : అయిదవ అఖిలభారత పెద్దరేపుల ఫుట్‌బాల్ పోటీలలో ఎ. విభాగంలో బొంబాయి జట్టు నిన్న విశాఖ జట్టును 4—1 స్కోరులో వోడించింది. కొచిన్ జట్టు మద్రాసును 2—0 గోలులతో వోడించింది. బి. విభాగంలో టూటికోరిన్ జట్టు మార్మగోవాను 2—0 స్కోరుతో వోడించింది.

షీష్‌మహల్ ట్రోఫీ : గులాబీజట్టు గెలుపు

లక్నో, జూన్ 3 : షీష్‌మహల్ క్రికెట్ పోటీలో కలకత్తాకు చెందిన గులాబీ 11 జట్టు నిన్న ఫైనల్స్‌లో మోడినగర్‌కు చెందిన మోడీ ఎంటర్ ప్రయిజెస్ జట్టును ఏడు వికెట్లతో వోడించి ట్రోఫీని ఈసారి కూడా సంపాదించుకొన్నది.

కొత్తప్రభుత్వానికి సహకారం: నందినీ శతపథి ప్రకటన

భువనేశ్వర్, జూన్ 3 : ఒరిస్సా పి.సి.సి. [యు] అధ్యక్షురాలు శ్రీమతి నందినీ శతపథి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి జరిగే కృషిలో రాష్ట్రంలో ఏర్పడనున్న కాంగ్రెస్ [ఐ] ప్రభుత్వంతో తమ పార్టీ సహకరించగలదని తెలియజేశారు.

అదే విధంగా, ప్రభుత్వం ఏదయినా ప్రజా వ్యతిరేక ప్రతిపాదన చేపట్టడం లేదా చర్యతీసుకోవడం జరిగితే తమ పార్టీ దానికి వ్యతిరేకంగా పోరాడగలదని ఆమె స్పష్టం చేశారు.

ఎన్నికలలో తమ పార్టీ పరాజయాన్ని గురించి ప్రస్తావిస్తూ, వోటమిని గెలుపుని తాము ఒకే దృష్టితో స్వీకరిస్తామని ఆమె అన్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యల పట్ల కొత్త ప్రభుత్వం అధికారానికి వచ్చిన వెంటనే శ్రద్ధ చూపగలదని ఆశిస్తున్నామని శ్రీమతి శతపథి అన్నారు.

పి.సి.సి. అధ్యక్ష పదవికి రాజీనామా

శాసన సభా ఎన్నికలలో తమ పార్టీ వోడిపోయిన ఫలితంగా శ్రీమతి శతపథి నిన్న పి. సి. సి అధ్యక్ష పదవికిరాజీనామా యిచ్చారు. ఈ మేరకు ఆమె పార్టీ అధ్యక్షుడు శ్రీ అర్జున్‌కు ఒక టెలిగ్రామ్‌పంపారు.

శాసన సభా ఎన్నికలు జరగబోతున్న తరుణంలో శ్రీ బినాయక్ ఆచార్యస్థానే ఆమె పార్టీ అధ్యక్షురాలిగా నియమించబడ్డారు.

జూన్ 20న విదేశాంగ శాఖ కార్యదర్శి చైనా యాత్ర

న్యూఢిల్లీ, జూన్ 3 : విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎరికే గోన్‌సాల్వెస్ జూన్ 20 నాడు జింగ్‌కు బయలుదేరి వెళతారు.

వాస్తవాలను తెలుసుకునేందుకు ఆయన ఈ పర్యటన చేస్తున్నారు.

విదేశాంగ శాఖ మాజీ మంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి గత ఏడాది చైనాతో అధికార పూర్వక చర్చలుజరిపిన తరువాత తిరిగి అధికార స్థాయిలో సంప్రదింపులు జరుగుతోవడం ఇదే ప్రథమం. భారత్—చైనాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి జరిగే కృషిలో భాగంగా ఈపర్యటన జరుగుతున్నదని మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి గత ఆరువారాలలో ఇద్దరు ప్రముఖ చైనా నాయకులతో సంభాషణలు జరిపిన దరిమిలా ఈ పర్యటన జరగబోవడం విశేషం

జూన్ 5న కాంగ్రెస్(యు) కార్యవర్గం సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 3 : అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సమీక్షించి, భావి కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడానికి కాంగ్రెసు [యు] కార్యవర్గం జూన్ 5 న ఇక్కడ సమావేశమవుతుంది.

పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకూడా అదేరోజున సమావేశమవుతుందని ఎ. ఐ. సి. సి. [యు] ప్రధాన కార్యదర్శి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా చెప్పారు.

కాంగ్రెసు [యు] పార్టీ మహా రాష్ట్రలో మాత్రమే చెప్పుకోదగ్గ ఫలితాన్ని సాధించింది. అక్కడ ఇంత వరకు 44 స్థానాలను గెలుచుకొని రెండవ పక్షంకంటే పెద్ద పక్షంగాఉన్నది. బీహార్‌లో పది స్థానాలను, రాజస్థాన్‌లో ఆరుస్థానాలను, ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది స్థానాలను, ఒరిస్సాలో రెండు స్థానాలను కాంగ్రెస్ (యు) గెలుచుకొన్నది.

విద్యుత్ కార్మికులచే వేతన నిరాకరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూన్ 3 : గుంటూరు ఆపరేషన్ డివిజన్‌లోని విద్యుత్ కార్మికులు, గత కొన్ని నెలలనుంచి తమకు రావలసిన బకాయిలు ఎన్ని విజ్ఞాపనలు చేసినను ఇప్పటికీ నిరసనగా శనివారం నాడు తమ జీతములను తీసుకొనడానికి నిరాకరించినట్లు, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి పనివారల సంఘం గుంటూరు విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సాంబశివరావు తెలియజేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ఖరీఫ్‌కై గోదావరి జలాలు 5, 6 తేదీలలో విడుదల

[స్వకీయ విలేఖరి]

ఏలూరు, జూన్ 3 : ఖరీఫ్ పంట కోసం నీటిని గోదావరి పశ్చిమ కాల్వద్వారా జూన్ 5వ తేదీన ఉటయం, గోదావరిఏలూరు కాల్వద్వారా జూన్ 8వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు వదలం బడుతుందని, పశ్చిమగోదావరి జిల్లాకలెక్టర్ శ్రీ బి. దానం విన్న యిక్కడ తెలియజేశారు.

జూన్ 5 నాటికి రాజస్థాన్ కాంగ్రెసు (ఐ) నాయకుని ఎన్నిక

జైపూర్, జూన్ 3 : రాజస్థాన్ శాసన సభకు కొత్తగా ఎన్నికయిన ఇందిరా కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశం నాయకుని ఎన్నిక కోసం నాలుగు రోజులలో ఏర్పాటవుతుందని పి. సి. సి. [ఐ] ప్రధాన కార్యదర్శి శ్రీ నావల్ కిషోర్‌శర్మ తెలియజేశారు.

ఇందిరా కాంగ్రెసు శాసనసభా పక్షంనాయకుని ఎన్నిక ఏకాభిప్రాయం ద్వారా జరగవచ్చునని ఆయన సూచించారు.

ఇందిరా కాంగ్రెస్ శాసన సభాపక్షం సమావేశం జూన్ 5 నాటికి జరగవచ్చునని ఆయన తెలిపారు.

జూన్ 7 విడుదల! ఉదయం ఆటతో!
నూతన దంపతులు
రిషికపూర్
నీతూసింగ్
డిశికపూర్
రంజిత్
దునియా మేరీ జేబులో
కలర్
దర్శకత్వం: టినూ ఆనంద్
సంగీతం: రాజేష్ రోషన్
శశికాంత్ లిరిక్స్
Moolik

జూన్ 14 విడుదల! ఉదయం ఆటతో!
పాతకొత్త తారల మేలి కలయిక!
అన్ని తరగతుల వారికి మేలైన కానుక!!
తమ్మారంగారెడ్డి సమర్పించు. భారతి ఆర్ట్ పిక్చర్స్
నిలువు దోపిడి
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: టి. రఘునాథ రెడ్డి
దర్శకత్వం: వై. ఈశ్వర రెడ్డి సంగీతం: చక్రవర్తి తారకరామ
Bachi

త్వరలో! అన్ని ముఖ్య కేంద్రాలలో
నవర్‌గ్రీన్ హీరోస్
డాక్టర్ యన్.టి.ఆర్
డాక్టర్ అక్కినేని శివరాగ
నటనతో సంచలనం
సృష్టించిన
శతదినోత్సవ చిత్రం!
లలితా ఫిలింస్
చరణదాసి
దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు
కృష్ణా-గుంటూరు: నారదా ఫిలింస్ రిలీజ్
Bachi

జూన్ 6 విడుదల! అన్ని ముఖ్య కేంద్రాలలో
"ఫిల్మ్‌ఫేర్" అవార్డు అందుకున్న... "సిల్వర్ జుబ్లీ" జరుపుకున్న... నాటికీ నేటికీ సంచలన చిత్రం!
కృష్ణంరాజు సమర్పించు గోపీకృష్ణా మూవీస్
అమరదీపం
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు
నిర్మాత: యు.వి. సూర్యనారాయణరాజు
నిర్వహణ: జయకృష్ణ లక్ష్మీ ఫిలింస్
సంగీతం: సత్యం ఫోటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి
LAKSHMI PILMS Bachi

90 వరోజు
నవరసాల వేడుకకు చేరువవుతూన్న...
అంజలీ పిక్చర్స్
చంద్రప్రియ
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: వి. మధుసూదనరావు
దర్శకత్వం: ఆదినారాయణరావు
నిర్మాత: ఆదినారాయణరావు తారకరామ
సంగీతం: ఆదినారాయణరావు, సత్యం
కెమెరా: ఉషాఫిలింస్ ఎడిటింగ్: వీరప్ప మధు